జ్ఞాని పురుష్ దాదా భగవాన్ నిర్వచించిన

# మానవ ధర్మం



ఏ విషయంలోనైతే నాకు బాధ కలుగుతుందో,

అటువంటి బాధను నేను ఎవరికీ కలిగించను

Telugu

జ్ఞాని పురుష్ దాదా భగవాన్ నిర్వచించిన

# మానవ ధర్మం

మూల గుజరాతి సంకలనం - డా.నీరు బెహన్ అమీన్

తెలుగు అనువాదం - మహాత్మగణం

**ప్రకాశకులు** : అజీత్ సి.పటేల్
దాదా భగవాన్ విజ్ఞాన్ ఫౌండేషన్
1, వరుణ్ అపార్ట్‌మెంట్, 37,శ్రీమాలి సొసైటీ
నవరంగ్‌పురా పోలీస్ స్టేషన్ ఎదురుగా,
నవరంగ్‌పురా, అహ్మదాబాద్ - 380009
గుజరాత్, భారత్
**ఫోన్:** + 91 79 3500 2100

© Dada Bhagwan Foundation,
5, Mamta Park Society, B\h. Navgujarat College,
Usmanpura, Ahmedabad -380014, Gujarat, India.
**Email :** info@dadabhagwan.org
**Tel :** + 91 79 3500 2100

**All Rights Reserved. No part of this publication may be shared, copied, translated or reproduced in any form (including electronic storage or audio recording) without written permission from the holder of the copyright. This publication is licensed for your personal use only.**

**First Edition** : June 2024 (500 copies)

**భావ మూల్యం** : 'పరమ వినయం', మరియు "నాకు ఎంతమాత్రం తెలియదు. అదే భావన

**Price** : Rs. 35

**ముద్రిక** : అంబా మల్టి ప్రింటింగ్
B−99, ఈల్క్‌ట్రానిక్స్ GIDC
క−6, రోడ్డు సెక్టర్−25
గాంధీనగర్ - 382044
గుజరాత్, India
**ఫోన్:** +91 79 3500 2142

**ISBN/eISBN** : 978-93-91375-61-4

**Printed in India**

# త్రిమంత్రం

(సర్వ విఘ్న నివారణ చేసే మంత్రం)







నమో అరిహంతాణం

నమో సిద్ధాణం

నమో ఆయరియాణం

నమో ఉవజ్ఝాయాణం

నమో లోయే సవ్వ సాహూణం

ఏసోపంచణమోక్కారో,

సవ్వాపావప్పణాసణో

మంగళా ణం చ సవ్వేసిం,

పడమం హవయీ మంగళం

ఓం నమో భగవతే వాసుదేవాయ

ఓం నమో శివాయ

జై సచ్చిదానంద



# దాదా భగవాన్ ఎవరు?

అది జూన్ 1958 లో ఒక సాయంత్రం సమయం సుమారు 6:00, ప్రదేశం రద్దీగా  ఉన్న సూరత్ పట్టణ రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫార్మ్ నం. 3.లో బెంచీ మీద కూర్చునివున్న శ్రీ అంబాలాల్ మూల్జీ భాయ్ పటేల్ అనే దేహమందిరంలో, ప్రకృతిపరంగా, అక్రమ రూపంలో, ఎన్నో జన్మలుగా వ్యక్తమయ్యేందుకు ఆత్రుతగా ఎదురుచూస్తున్న 'దాదా భగవాన్' పూర్ణ రూపంలో ప్రకటితమయ్యారు, ఆధ్యాత్మిక అద్భుతంలా.  ఒక గంట సమయంలోనే ఆయనకు విశ్వ దర్శనం అయింది.  "నేనెవరు? భగవంతుడు ఎవరు? విశ్వాన్నంతా ఎవరు నడిపిస్తున్నారు? కర్మ అంటే ఏమిటి? ముక్తి అంటే ఏమిటి?" ఇలాంటి ప్రపంచంలో ఆధ్యాత్మిక ప్రశ్నలన్నిటికీ సమాధానం వచ్చింది.  ఈ విధంగా దైవం, విశ్వానికి సంబంధించిన ఒక అద్వితీయమైన పూర్ణ స్వరూప దర్శనం కావించింది, దాని ఫలస్వరూపమే శ్రీ అంబాలాల్ మూల్జీ భాయ్ పటేల్, గుజరాత్‌లోని చరోతర్ క్షేత్రంలోని భాదరణ్ గ్రామంలో పాటీదార్, ఒక కాంట్రాక్ట్ పని చేసే వ్యక్తి, అయినా కూడా సంపూర్ణ వీతరాగ పురుషుడు.

"వ్యాపారంలో ధర్మం పాటించాలి కాని, ధర్మాచరణలో వ్యాపారం చేయగూడదు" అనే సిద్ధాంతంతోనే ఆయన జీవితమంతా గడిపారు. ఆయన ఎప్పుడూ ఎవరి దగ్గరి నుంచీ డబ్బు తీసుకోలేదు సరికదా తన ఆదాయం నుంచే తీర్థయాత్రలు చేసే భక్తులకు ఆర్థిక సహాయం చేసారు.

ఆ విధంగా ఆయనకు కేవలం రెండు గంటలలోనే సిద్ధించిన అద్భుతమైన జ్ఞానాన్ని ఉపయోగించి, ఆయన ఎందరో ముముక్షువులకు ఆత్మజ్ఞానాన్ని ప్రసాదించారు. దాన్ని ఆయన అక్రమ మార్గం అని అన్నారు.  అక్రమ అంటే ఒక క్రమం లేని అర్థం.  క్రమం అంటే ఒక మెట్టు పైన మరో మెట్టుని క్రమంగా ఎక్కుతూ వెళ్ళటం.  అక్రమ మార్గమంటే షార్ట్‌కట్‌లో లిఫ్ట్ ద్వారా పైకి చేరుకోవటం.

ఆయన "దాదా భగవాన్ ఎవరు" అన్న రహస్యాన్ని స్వయంగా చెప్తూ, "మీ ముందు కనిపిస్తున్న ఈ ఆకారం దాదా భగవాన్ కాదు.  ఈయన ఎ.ఎమ్.పటేల్.  మేము ఒక జ్ఞానపురుషుడను, లోపల ప్రకటితమైనది దాదా భగవాన్.  దాదా భగవాన్, 14 లోకాలకు నాధుడు.  ఆయన మీలో కూడా ఉన్నాడు.  అందరిలోనూ ఉన్నాడు.  మీలో అవ్యక్త రూపంలో ఉన్నాడు, నాలో సంపూర్ణ రూపంలో వ్యక్తమై  ఉన్నాడు.  ఆ దాదా భగవాన్ గారికి నేను కూడా ప్రణామం చేస్తాను".

# విన్నపం

జ్ఞాని పురుషులు పూజ్య దాదాభగవాన్ శ్రీముఖం నుంచి వెలువడ్డ ఆధ్యాత్మిక, వ్యావహారిక జ్ఞానానికి సంబంధించిన వాణిని రికార్డ్ చేసి, దానిని సంకలన సంపాదకీయాలతో పుస్తక రూపంలో ప్రచురించటం జరుగుతుంది. వివిధ విషయాల మీద వెలువడిన అద్భుతమైన సారస్వత సంకలనాన్ని ఈ పుస్తకాలలో చూస్తారు. అవి కొత్తగా చేరిన పాఠకులకు కూడా ఒక వరంలా పనిచేస్తుంది.

ఈ అనువాదాలలో, స్వయంగా దాదాజీ వాణిలాగానే వినిపించే విధంగా ఉండేందుకు విశేష ప్రయత్నాలు జరిగాయి. ఈ కారణంగా కొన్ని సందర్భాలలో తెలుగు వ్యాకరణానికి భిన్నంగా ఉందనిపించవచ్చు. కానీ, దాని వెనుకనున్న లక్ష్యాన్ని పరిగణనలోకి తీసుకుంటే ప్రయోజనకరంగా ఉంటుంది.

ఈ పుస్తకంలో ఎన్నో చోట్ల నిఘంటువులలోని వాక్యాలు కాక, దాదాశ్రీ ఉపయోగించిన వ్యాక్యాలను ఎక్కువ స్పష్టత రావటం కోసం తీసుకుని రాయటం జరిగింది. అందువలన కొన్ని చోట్ల ఇంగ్లీషు పదాలనే దీనికి మూలమైన హిందీ పుస్తకంలో హిందీ పదాలలా రాయటం జరిగింది. అదే దాదాశ్రీ శ్రీముఖం నుంచి వెలువడిన గుజరాతీ మాటలనైతే యథాతథంగా ఇటాలిక్స్‌లో రాయటం జరిగింది. ఎందుకంటే, వాటికి సమానమైన, వాటి పూర్తి అర్థాన్నిచ్చే హిందీ పదాలు లేవు కనుక. కాకపోతే వాటికి దగ్గర్లో ఉన్న హిందీ పదాలను ఆ పుస్తకాలలో చివర్లో ఇచ్చారు.

ఒక జ్ఞాని వాక్యాలను హిందీలో అనువాదం చేయటానికి వారి వంతు ప్రయత్నం చేసామని చెప్తున్నారు. అదే ప్రయత్నం తెలుగులో కూడా జరిగింది. కాకపోతే దాదాశ్రీ అందించిన ఆత్మజ్ఞానాన్ని యథాతథంగా పొందాలంటే, దాన్ని గుజరాతీలో చదివితేనే ఆ పని పూర్తిగా జరుగుతుంది. జ్ఞానపు లోతులలోకి వెళ్ళాలంటే, ఆ వాక్యాలలోని మర్మాన్ని పూర్తిగా అవగతం చేసుకోవాలంటే గుజరాతీ భాషను నేర్చుకోమని మేమివ్వగల సలహా.

అనువాదంలోని లోపాలకు మమ్మల్ని క్షమించవలసిందిగా ప్రార్థన.

# సంపాదకీయం

మనిషి జీవితాన్ని అందరూ జీవిస్తున్నారు. పుట్టారు, చదువు నేర్చుకున్నారు, ఉద్యోగం చేసారు, పెళ్ళి చేసుకున్నారు, తండ్రి అయ్యారు, తాత అయ్యారు, దేహం చాలించారు. జీవితమంటే ఇంతేనా? ఇలా జీవించటంలో అర్థమేముంది? జన్మించటం ఎందుకు జరుగుతుంది? జీవితంలో ఏం లభిస్తుంది? మనిషికి దేహం లభించింది కనుక తనకు తానుగా మానవ ధర్మాన్ని పాటించాలి. మానవత్వంతో మెలగాలి. అప్పుడే జీవితం ధన్యమైందని అనబడుతుంది.

మానవత్వానికి నిర్వచనం ఏమిటన్నది స్వయంగా నిర్ణయించుకోవాలి. "ఎవరైనా నన్ను బాధించినట్లయితే నాకు బాగుండదు. అందుకే నేను ఎవరినీ బాదించగూడదు" అనే ఈ సిద్ధాంతం జీవితంలో చేసే ప్రతి వ్యవహారంలోను, ఎవరికైతే ఫిట్ (క్రియాకారి) ఔతుందో, వాళ్ళకి మానవత్వం పూర్తిగా అబ్బినట్లే.

మనిషి జన్మత: నాలుగు రోడ్ల జంక్షన్ (కేంద్రస్థానం) లో ఉన్నాడు. అక్కడి నుండి నాలుగు మార్గాలలోను వెళ్ళటానికి స్వాతంత్ర్యం ఉంది. కానీ, ఏ కారణాలను తయారుచేసుకుంటాడో, ఆ దారిలో వెళ్ళవలసివుంటుంది. మానవ ధర్మంలో ఉంటే తిరిగి మనిషి జన్మని తీసుకుంటావు. మానవ ధర్మం నుంచి తొలగిపోతే, జంతు జన్మ లభిస్తుంది. మానవ జన్మ నుంచి కూడా పైకి వెళ్ళి, సూపర్ హ్యూమన్ (దైవీ గుణాల మనుష్యుడు) ధర్మంలోకి వచ్చి, జీవితమంతా పరోపకారంలోనే గడిపితే, దైవగతి లభిస్తుంది. ఒకవేళ మానవ జన్మలో ఆత్మజ్ఞాని నుంచి ఆత్మధర్మాన్ని పొందితే, చివరకు మోక్షగతి–పరమపదం ప్రాప్తిస్తుంది.

పరమపూజ్య దాదాశ్రీ అయితే, మనిషి తన మానవ ధర్మంలో ప్రగతిని ఇటువంటి చక్కని సత్సంగం ద్వారా ప్రాప్తించేటట్లుగా చేసారు. అదంతా ప్రస్తుత సంకలనంలో చేర్చటం జరిగింది. ఆ జ్ఞానమంతా ఈ కాలపు పిల్లలు, యువతకు అందినట్లయితే, జీవనం ప్రారంభం నుంచే మానవ ధర్మంలో వచ్చేస్తారు. అప్పుడు ఈ మానవ జన్మ సార్థకమై ధన్యులౌతారు కనుక అదే అభ్యర్థిస్తున్నాను.

**–డా. నీరూ బెహన్ అమీన్**

## దాదా భగవాన్ నిర్వచించిన

# మానవ ధర్మం

### మానవతా ధ్యేయం

**ప్రశ్నకర్త :** మానవ జీవితానికి ధ్యేయం ఏమిటి?

**దాదాశ్రీ :** మానవత్వానికి యాభై శాతం మార్కులు పడాలి. మానవ ధర్మమేదైతే ఉందో, అందులో యాభై శాతం మార్కులు రావాలి. ఇదే మానవ జీవిత ధ్యేయం. ఎవరైనా ఇంకా పెద్ద ధ్యేయాన్ని పెట్టుకుంటే, తొంభై శాతం మార్కులు తెచ్చుకోవాలి. మానవత్వపు గుణాలుండాలి కదా. మానవతా గుణాలు ఉండాలి కదా. మానవత్వమే లేకపోతే, మానవ జీవితానికి ధ్యేయమనేది ఎక్కడుంది?

ఇదే లైఫ్ (జీవితం) అంతా ఫ్రాక్చర్ (ముక్కలు) అయ్యింది. ఎందుకోసం బ్రతుకుతున్నాం అన్నది కూడా తెలియదు. మనిషి జీవితసారం ఏమిటి? ఏ మార్గంలో వెళ్ళాలో ఆ మార్గం దొరకాలి లేదా మోక్షం పొందాలంటే మోక్షం లభించాలి.

## అది సంతసమాగమంతో లభిస్తుంది

**ప్రశ్నకర్త :** మనిషి ధ్యేయం ప్రాప్తించాలంటే ఏది తప్పనిసరిగా చెయ్యాలి, ఎంత కాలం వరకు?

**దాదాశ్రీ :** మానవతలో ఏమేం గుణాలు ఉన్నాయి, వాటిని ఎలా పొందాలి అన్నవి తెలుసుకోవాలి. మానవతా గుణసంపన్నులు ఎవరైతే ఉన్నారో, అటువంటి సంత పురుషులుంటే, మీరు వాళ్ళ దగ్గరికెళ్ళి కూర్చోవాలి.

## ఇదే సరైన మానవ ధర్మం

ఇప్పుడేం ధర్మాన్ని పాటిస్తున్నావు?

**ప్రశ్నకర్త :** మానవ ధర్మ పాలన చేస్తాను.

**దాదాశ్రీ :** మానవధర్మమని దేన్ని అంటారు?

**ప్రశ్నకర్త :** శాంతి, అంతే.

**దాదాశ్రీ :** లేదు. శాంతి అనేది మానవ ధర్మ పాలనా ఫలితం. కాని, మానవ ధర్మానికి అంటే మీరు దేన్ని పాటిస్తున్నారు?

**ప్రశ్నకర్త :** ఏది పాటించటం లేదు. ఏ సాంప్రదాయంలోను ఉండదలచుకోలేదు అంతే. ఏ జాతిలోను ఉండకపోవటమే మానవ ధర్మం.

**దాదాశ్రీ :** కాదు. అది మానవ ధర్మం కాదు.

**ప్రశ్నకర్త :** అయితే మరి మానవ ధర్మమంటే ఏమిటి?

**దాదాశ్రీ :** మానవ ధర్మానికి అర్థమేమిటి అన్న విషయంలో మనం కాస్త మాట్లాడుకుందాం. పూర్తి విషయమైతే చాల ఎక్కువే కాని, మనం కొద్దిగా మాట్లాడుకుందాం. ఏ మనిషికీ మన వలన బాధ కలుగకూడదు. ఇతర జీవాల

మాట వదిలిపెట్టి, "నా వలన వీళ్ళకి బాధ అనేది కలుగకూడదు" అని కనీసం మనుష్యుల సంగతే చూస్తే, అది మానవ ధర్మం.

నిజానికి మానవ ధర్మమని దేన్ని అంటారు? మీరు ఒక సేఠ్ అవటం, నౌకరుని ఎక్కువగా బెదిరిస్తూవుంటే, ఆ సమయంలో మీకు, "నేనే గనక నౌకరునయితే ఏం జరిగివుండేది?" అనే ఆలోచన రావాలి. ఈ మాత్రం ఆలోచన వస్తే చాలు మీరు అతనికి పద్ధతిగా చెప్తారు కాని, ఎక్కువగా అనరు. మీరు ఎవరికైనా నష్టం కలిగిస్తే, ఆ సమయంలో మీకు "నేను ఎదుటివానికి నష్టం కలిగిస్తున్నాను. కాని, ఎవరైనా నాకు నష్టం కలిగిస్తే ఏం జరుగుతుంది" అన్న ఆలోచన రావాలి.

మానవ ధర్మమంటే, మనకి ఏదైతే ఇష్టమో అదే వాళ్ళకి ఇవ్వటం, మనకి ఇష్టంలేనిదాన్ని ఇతరులకు ఇవ్వకపోవటం. మనల్ని ఎవరైనా ఎత్తిపొడుస్తుంటే మనకి నచ్చదు కదా, మనం కూడా ఎదుటివారిని ఎత్తిపొడవకూడదు. ఎవరైనా మనల్ని తిడుతుంటే మనకి బాగుండదు కదా, మనం కూడా ఎవరినీ తిట్టగూడదు. మానవధర్మమంటే మనకి ఏది నచ్చదో, ఆ పనిని ఎదుటివారి పట్ల చేయగూడదు. మనకి నచ్చేపనిని ఎదుటివారికి చేయాలి. అదే మానవ ధర్మమంటే. ఇది గుర్తుపెట్టుకుంటారా లేదా? ఎవరినైనా ఇబ్బంది పెడుతున్నారా? లేదా? ఐతే సరే.

'నా వలన ఎవరికీ ఇబ్బంది కలుగకూడదు' అలా నడిస్తే పని జరుగుతుంది.

## దార్లో డబ్బులు దొరికితే...

ఎవరికైనా ఒక పదిహేను వేల రూపాయలు, వంద వంద రూపాయల నోట్ల బండిల్స్ దారిలో దొరికితే, మన మనసులో, "నావే ఇన్ని డబ్బులు పోయినట్లయితే నాకెంత దు:ఖం కలుగుతుంది! మరి అలాంటప్పుడు ఈ డబ్బు

ఎవరిదో వాళ్ళకెంత దు:ఖం కలిగివుండవచ్చు" అనే ఆలోచన రావాలి. అందువలన మనం వార్తాపత్రికలో ప్రకటన ఇవ్వాలి– ఈ ప్రకటన ఖర్చులను చెల్లించి, నిరూపణలతో మీ బండిల్స్‌ని తీసుకునివెళ్ళవచ్చు అని. అంతే ఇలా మానవతను అర్థం చేసుకోవాలి. ఎందుకంటే ఇంతైతే మనం అర్థం చేసుకోగలం కదా! మనకి ఎలా అయితే బాధ కలుగుతుందో, ఎదుటివారికి కూడా అలాగే బాధ కలుగుతుండవచ్చు. ప్రతి ఒక్క విషయంలోను మీకు ఇదే రకమైన ఆలోచన రావాలి. కానీ, ఈ రోజుల్లో అటువంటి మానవత లేకుండా పోయింది, కనుమరుగైంది. ఇదే బాధ. లోకులు కేవలం తమ స్వార్థంలోనే ఉన్నారు. దాన్ని మానవత్వం అనరు.

ప్రస్తుతకాలంలో మనుషులు, "ఉచితంగానే దొరుకుతున్నది కదా!" అని అనుకుంటారు. అరే బాబూ, మీరేదైనా పోగొట్టుకుంటే, అది కూడా ఎదుటివారికి ఉచితంగా లభించినట్లే కదా.

**ప్రశ్నకర్త :** కానీ, ఒకవేళ, "నాకు ఈ దొరికిన ఈ డబ్బులను, మరోలా కాకుండా, నా దగ్గర పెట్టుకోను, కాని పేదలకు పంచుతాను" అని అనుకుంటే,

**దాదాశ్రీ :** కాదు, పేదలలో కాదు, ఆ డబ్బుని దాని సొంతదారుకి ఎలా చేర్చాలి, అతన్ని వెతికి, అతనికి తెలియజేసి, అతనికి అందించాలి. అయినా ఆ మనిషి అడ్రసు తెలియకపోతే, అతను పరాయి ప్రాంతంవాడైతే, అప్పుడు ఆ డబ్బుని ఏదైనా సత్కార్యానికి  ఉపయోగించాలి కాని, తన దగ్గర పెట్టుకోగూడదు.

మీరెవరికైనా తిరిగిచ్చినట్లయితే, మీకు కూడా తిరిగిచ్చేవారు దొరుకుతారు. మీరేగనక తిరిగివ్వకపోతే, మీకు ఎలా తిరిగివస్తుంది? అంటే, మనం మన అవగాహనను మార్చుకోవాలి.  లేకపోతే నడవదు కదా. అదొక మార్గమని కూడా అనిపించుకోదు కదా! ఇంత డబ్బు సంపాదిస్తున్నావు కానీ, సుఖంగా లేవు ఎందుకని?

మీరు ఎవరిదగ్గరి నుండైనా రెండు వేల రూపాయలను అప్పుగా తీసుకునివచ్చి, దాన్ని తిరిగిచ్చే వెసులుబాటులేక మనసులో, 'ఇప్పుడతనికి తిరిగి ఎలా ఇస్తాము, ఇవ్వనందాము' అనే ఆలోచన వస్తే? అలాంటి ఆలోచన వస్తూనే మనసులో, 'నా దగ్గరి నుండి ఎవరైనా తీసుకుని, ఇలాంటి ఆలోచనలో ఉంటే నా పరిస్థితి ఏమిటి?' అనే ఆలోచన రావాలి. అంటే, మనం ఎలా ఉండాలంటే, మన ఆలోచన చెడిపోకూడదు. అదే మానవ ధర్మం.

ఎవరికీ బాధకలుగకూడదు అన్నదే అన్నిటికన్నా గొప్ప జ్ఞానం. ఈ మాత్రం చేయండి చాలు. కందమూలాలు తినకపోవచ్చు కానీ మానవత్వాన్ని పాటించకపోతే అంతా వ్యర్థమే. అలా లోకుల నుంచి అపహరించే తినేవాళు ౣ చాలమంది ఉన్నారు.అవి జంతువుల యోనిలోకి పోయాయి, అక్కడి నుండి ఇంకా తిరిగి రాలేదు. ఇదంతా నియమానుసారం జరుగుతుంది. గుడ్డి దర్బారు లేదిక్కడ. వ్యర్థపు మాటలు చెల్లవు. అంధత్వం లేదు. గుడ్డి దర్బారు కాదిది. ఇది నియమబద్ధంగా జరుగుతోందా లేక గుడ్డి దర్బారా?

**ప్రశ్నకర్త :** స్వాభావిక పాలనే.

**దాదాశ్రీ :** స్వాభావిక పాలన. *పోల్* (గుడ్డితనం) చెల్లదు. మీకు అర్థమైందా? 'నాకెంత బాధ కలుగుతుందో, అంతే అతనికీ కలుగుతుండవచ్చు కదా?' ఎవరికైతే ఇటువంటి ఆలోచన ఉంటుందో, వాళ్ళంతా మానవధర్మ పాలనచేసేవారు. లేకపోతే మానవ ధర్మమనే మాటే ఎలా వస్తుంది.

## అప్పు తీసుకున్న డబ్బు తిరిగి చెల్లించకపోతే?

మనకి ఎవరైనా పదివేల రూపాయలు ఇస్తే, మనం దాన్ని అతనికి తిరిగి ఇవ్వకపోతే, మన మనసులో, 'నేనెవరికైనా డబ్బులిచ్చి, వాళ్ళు నాకు తిరిగివ్వకపోతే, నాకెంత బాధ కలుగుతుంది? అందువలన వీలైనంత త్వరగా

అతనికి తిరిగివ్వాలి.' మన దగ్గరే ఉంచేసుకో కూడదు. మానవ ధర్మమంటే ఏమిటి? మనకి ఎలా అయితే బాధ కలుగుతుందో, అలాగే ఎదుటివారికి కూడా కలుగుతుంది. కానీ, ప్రతి మానవ ధర్మం వేరువేరుగా ఉంటుంది. ఎవరికి ఎలాంటి డెవలప్‌మెంట్ (అంతర్వికాసం) జరుగుతుందో, దాని ప్రకారమే వారి మానవ ధర్మం ఉంటుంది. మానవ ధర్మమనేది ఒకేలా ఉండదు.

ఎవరికైనా దు:ఖం కలిగించే ముందు, మనసులో ఆలోచన, "నాకెవరైనా దు:ఖాన్ని కలగిస్తే ఎలా ఉంటుంది?' అని రావాలి. అప్పుడు ఇతరులకు దు:ఖాన్ని కలిగించటం మానేస్తారు. అదే మానవత్వం.

## అతిథులు ఇంటికి వచ్చినపుడు...

మనం ఎవరింటికైనా అతిథులుగా వెళ్ళినపుడు, కర్త గురించి ఆలోచించాలి. నా ఇంటికే అతిథి వచ్చి పదిహేను రోజులుంటే ఎలా ఉంటుంది? అని ఆలోచించాలి. అందువలన ఆ ఇంటి కర్త మీద భారం వేయగూడదు. రెండు రోజులు ఉన్న తర్వాత ఏదో ఒక వంకన బైటికి వెళ్ళి హెూటల్‌కి వెళ్ళిపోవాలి.

మనుషులు ఎంతసేపు తన సొంత సుఖాన్ని చూసుకోవటంలోనే నిమగ్నమైవుంటారు. ఇతరుల సుఖంలోనే నా సుఖముంది అనే ఆలోచన తరిగిపోతూవుంది. "ఇతరుల సుఖమే నా సుఖం" అనేది ఇక్కడ గతించిపోయింది. తన సుఖంలోనే నిమగ్నమైవుంటున్నారు. "నాకు టీ దొరికింది చాలు!" అన్నట్లు.

అన్యమైనవి (వేరే ఏదో) గుర్తుపెట్టుకోవలసిన అవసరం మీకు లేదు. 'కందమూలాలు తినగూడదు' అన్నది తెలియకపోయినా పరవాలేదు కానీ ఇది తెలుసుకుంటే చాలు. మీకెలాంటిది బాధిస్తుందో అలాంటిది మరొకరకి ఉండగూడదు అనే విధంగా ఉంటే దాన్ని మానవ ధర్మమంటారు. ఈ మాత్రం ధర్మపాలన చేస్తే అదే ఎక్కువ. ఇప్పుడు ఇలాంటి కలియుగంలో, ఏ మానవుడు ధర్మాన్ని పాటిస్తాడో, అతనికి మోక్షానికి ముద్ర వేయాలి. కానీ, సత్యయుగంలో,

కేవలం మానవ ధర్మం పాటిస్తే నడిచేది కాదు. అది ఇప్పుడే ఈ కాలంలోనే, తక్కువ మార్కులతో పాస్ చేయవలసివస్తోంది. నేను చెప్పదలచుకున్నది మీకు అర్థమౌతోందా? కనుక, ఎందులో పాపముంది, ఎందులో లేదు అంత తెలుసుకో చాలు.

## వక్ర దృష్టి ఉంటే మానవత్వం చెడిపోతుంది

దీనికంటే ఎక్కువ మానవ ధర్మమంటే ఏమిటంటే, ఇతర స్త్రీని చూసి ఆకర్షితులవటం జరిగితే వెంటనే, "ఇదే నా చెల్లిని ఎవరైనా ఈవిధంగా చెడు దృష్టితో చూస్తే ఏం జరుగుతుంది?" అని ఆలోచించు. నాకు బాధ కలుగుతుంది. అలా ఆలోచిస్తే, దాని పేరే మానవ ధర్మం. "అందువలన నేను ఏ స్త్రీనీ చెడు దృష్టితో చూడగూడదు" అని పశ్చాత్తాపపడండి. అలా డెవలప్‌మెంట్ జరగాలి కదా!

మానవ ధర్మమంటే ఏమిటి? తన భార్యను మరెవరైనా చెడ్డ దృష్టితో చూస్తే తనకి బాగుండదు కదా, అదే విధంగా, తను కూడా ఎదుటివాని భార్యను చెడు దృష్టితో చూడగూడదు. తన సొంత కూతుళ్ళను ఎవరైనా చెడు దృష్టితో చూస్తే తనకి బాగుండదు కదా. అదేవిధంగా తను కూడా ఇతరుల కూతుళ్ళను చెడు దృష్టితో చూడగూడదు. ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకోవలసిన విషయమేమిటంటే, నేనెవరైనా అమ్మాయిని చెడు దృష్టితో చూస్తే, నా కూతురు మీద కూడా ఎవరైనా చెడు దృష్టితో చూస్తారు అని. అలా గుర్తుపెట్టుకుని వుండటమే మానవధర్మం అనిపించుకుంటుంది.

మానవధర్మమంటే మనకి ఇష్టం లేనిదాన్ని ఇతరులపట్ల ఎప్పుడూ చేయగూడదు. మానవ ధర్మం లిమిటెడే (పరిమితమైనది), లిమిట్‌ని మించింది కాదు. కాని అంతమాత్రం చేస్తే చాలు అదే ఎక్కువ.

నీ భార్యవుంటే, భగవంతుడు అన్నదేమిటంటే, నువ్వు పెళ్ళి చేసుకున్నావు, దాన్ని ప్రపంచం స్వీకరించింది, నీ అత్తమామలు స్వీకరించారు, నీ కుటుంబం స్వీకరించింది, అందరూ స్వీకరించారు. భార్యతో కూడి సినిమా చూడటానికి వెళ్తే ఎవరైనా వేలెత్తి చూపిస్తారా ఏమిటి? కానీ అదే పరాయి స్త్రీతో వెళ్తే?

**ప్రశ్నకర్త :** అమెరికాలో దీని మీద ఎవరూ అభ్యంతరం చెప్పరు.

**దాదాశ్రీ :** అమెరికాలో అభ్యంతరం చెప్పరు కానీ భారతదేశంలోనైతే అభ్యంతరం చెప్తారా లేదా? ఇది సరైన పద్ధతి. కానీ అక్కడివారు దీన్ని అర్థం చేసుకోరు. పైగా మనం ఏ దేశంలో జన్మించామో, అక్కడ ఇలాంటి విషయం మీద అభ్యంతరం చెప్తారు కదా! అటువంటి అభ్యంతరకరమైన పని కూడా తప్పే.

ఇక్కడైతే ఎనభై శాతం మనుషులు జంతు గతిలోకి పోయేవారే. వర్తమానంలో ఎనభై శాతం మనుషులు! ఎందుకంటే, మనిషి జన్మని పొంది ఏం చేస్తున్నారు? కల్తీ చేస్తున్నారు. తన హక్కులేకుండా అనుభవిస్తున్నారు. తన హక్కు లేనిదాన్ని దోపిడీ చేస్తున్నారు. హక్కు లేకపోయినా పొందాలని ఆశిస్తున్నారు. ఇలాంటి ఆలోచనలు చేస్తున్నారు, లేదా పరస్త్రీని చెడు దృష్టితో చూస్తున్నారు. మనిషికి తన భార్యను పొందే హక్కే ఉంది. కానీ హక్కు లేకుండానే పరస్త్రీ మీద వ్యామోహం ఉండగూడదు. అందుకూ దండన లభిస్తుంది. కేవలం దృష్టి చెడితే దానికీ శిక్ష, జంతు గతి ప్రాప్తించటం జరుగుతుంది. ఎందుకంటే అది పాశవికత అనిపించుకుంటుంది. (నిజమైన) మానవత ఉండాలి.

మానవధర్మానికి అర్థమేమిటి? తనకి హక్కున్నదాన్ని అనుభవించటం మానవధర్మం. అలా మీరు స్వీకరిస్తారా లేదా?

**ప్రశ్నకర్త :** నిజమేనండి.

**దాదాశ్రీ :** మరి హక్కు లేనిదాని విషయంలో?

**ప్రశ్నకర్త :** స్వీకరించగూడదు. జంతుగతిలోకి పోతారు అనేదానికి ప్రమాణమేమైనా ఉందా?

**దాదాశ్రీ :** ఆ. ప్రమాణసహితమైనదే ఇది. ప్రమాణం లేకుండా అలా వ్యర్థంగా మాట్లాడలేను.

మనిషిగా ఎప్పటివరకు ఉంటారు? 'హక్కు లేకుండా కొంచెం కూడా అనుభవించనప్పుడు' అప్పటి వరకు మనిషి జన్మ ఉంటుంది. తన హక్కులో ఉన్నది అనుభవిస్తే అది మనిషి జన్మ లభిస్తుంది, హక్కు లేనిది అనుభవిస్తే జంతు గతిలోకి పోతారు. తన హక్కుని కూడా ఇతరులకు ఇచ్చినవారికి దేవగతి ప్రాప్తిస్తుంది. హక్కు లేనిదాన్ని ఇతరులను కొట్టి మరీ తీసుకుంటే నరకగతి ప్రాప్తిస్తుంది.

## మానవతకు అర్థం

మానవత అంటే, "నాదేదైతే ఉందో నేను దాన్ని అనుభవిస్తాను, నీదేదైతో ఉందో, దాన్ని నీవనుభవించు. నా వంతుకి వచ్చినది నాది, నీ వంతుకి వచ్చినది నీది. పరాయి దానిమీద దృష్టి పెట్టకు. ఇదే మానవతకు అర్థం. మరి పాశవికత అంటే, "నాదేదైతో ఉందో అదీ నాదే, నీదేదైతే ఉందో అదీ నాదే". మరి దైవగుణమని దేన్ని అంటారు? "నీవేమైతే ఉన్నాయో అవి నీవి, నావి కూడా నీవే". పరోపకారి తనవైనవాటిని కూడా ఇతరులకు ఇస్తాడు. దైవీగుణాలను కలిగినవారు కూడా అలాగే చేస్తారా లేదా? మీకు ఈ కాలంలో మానవత కనిపిస్తుందా ఎక్కడైనా?

**ప్రశ్నకర్త :** ఎక్కడైనా ఒకచోట కనిపిస్తుంది. కొన్ని చోట్ల కనిపించనే కనిపించదు.

**దాదాశ్రీ :** ఎక్కడైనా పాశవికత కనిపిస్తుందా? వాళ్ళు కొమ్ములు విదిలిస్తుంటే మనకి అర్ధమౌతుంది కదా వాళ్ళు బర్రెలలాంటివాళ్ళని, అందుకే కొమ్ములతో పొడవటానికి వస్తారు! ఆ సమయంలో మనం తప్పుకోవాలి. అటువంటి పాశవికుడు రాజుని కూడా వదిలిపెట్టడు! ఎదురుగా రాజు వస్తుంటే కూడా బర్రె సోదరుడు తనదారిని తాను పోతుంటాడు. అక్కడ రాజుకి కూడా పక్కకు తప్పుకుని పోవలసివుంటుందే కానీ, అది తప్పుకోదు.

## మానవత్వాన్ని మించిన గుణం ఇదే

మానవత్వానికి మించిన సూపర్ హ్యూమన్ (దైవీ మానవుడు) అని ఎవరిని అంటారు? మీరు పదిసార్లు నష్టం కలిగించినా, మీకు అవసరమైనప్పుడు ఆ వ్యక్తి మీ సహాయానికి వస్తే! మీరు మళ్ళీ అతన్ని నష్టపరిచినా, అప్పటికీ మీ అవసర సమయంలో అతను మీకు సాయం చేస్తే. అతని స్వభావమే సహాయం చేసేది. అందువలన అతను 'సూపర్ హ్యూమన్' అని మనం అర్థం చేసుకోవచ్చు. దీన్ని దైవీ గుణమని అంటారు. అలాంటి మనిషైతే ఎప్పుడో ఎక్కడో ఉంటాడు. ఇప్పుడు అలాంటి మనిషి కనపడనేకనపడడు కదా. ఎందుకంటే లక్షలాది మనుషులలో ఒకరో అరో అలాంటివారుంటారు. అది నిరూపణయింది.

మానవతా ధర్మానికి విరుద్ధంగా మరేదైనా ధర్మాన్ని పాటించినట్లయితే, పాశవిక ధర్మాన్ని పాటిస్తే, పశువులోకి పోతారు. రాక్షస ధర్మాన్ని పాటిస్తే రాక్షసులలోకి పోతారు. అంటే, నరకగతికి పోతారు. ఒకవేళ సూపర్ హ్యూమన్ ధర్మపాలన చేస్తే దేవగతిలో వెళ్తారు. మీకు అర్థమైంది కదా నేను చెప్పదలచుకున్నది?

## ఎంత తెలుసో, అంత ధర్మాన్ని బోధిస్తారు

ఇక్కడ (భారతదేశంలో) సంత పురుష్, జ్ఞాని పురుష్ జన్మనెత్తుతారు. వాళు ళ్ళ జనులకు లాభం చేకూర్చుతారు. వాళ్ళు అంతకు ముందే గట్టు దాటివుంటారు,

వాళ్ళు ఇతరులను కూడా గట్టు దాటిస్తారు. వాళ్ళు ఎలా తయారయ్యారో అలా తయారుచేస్తారు. వాళ్ళు స్వయంగా మానవతా ధర్మాన్ని పాటిస్తున్నట్లయితే, మానవతా ధర్మాన్ని బోధిస్తారు. అంతకంటే పై స్థాయికి వెళ్ళినవారు, దైవీ ధర్మాన్ని బోధిస్తారు. 'అతి మానవులు' (సూపర్ హ్యూమన్), అతి మానవ ధర్మాన్ని బోధిస్తారు. అలా ఎవరు ఏ ధర్మాన్ని ఎరిగివుంటారో దాన్నే బోధిస్తారు. ఈ అన్ని అవలంబనల నుంచి ముక్తులయే జ్ఞానాన్ని పొందినవారు, వాళ్ళు ముక్తులౌతారు, వాళ్ళు ముక్తులయే మార్గాన్ని సూచించగలుగుతారు.

## పాశవతా ధర్మం ఇలా ఉంటుంది

**ప్రశ్నకర్త :** నిజానికి ధర్మమంటే మానవ ధర్మం. ఇక అందులో ముఖ్యంగా తెలుసుకోవలసింది, నిజానికి మానవ ధర్మం అంటే, "నా వలన ఎవరికీ దు:ఖం కలుగకూడదు" అన్నది వాళ్ళకి అన్నిటికన్నా పెద్ద నియమం. డబ్బు, హోదా, వైభవాలు వీటన్నిటి దురుపయోగాలు చెయ్యగూడదు. వాటిని సదుపయోగం చేయాలి. ఇవన్నీ మానవ ధర్మ సిద్ధాంతాలన్నది నా నమ్మకం. మీ దగ్గరి నుంచి తెలుసుకోగోరేది ఏమిటంటే ఇది సరేనా అని.

**దాదాశ్రీ :** నిజానికి మానవ ధర్మం ఇదే– ఏ జీవికీ ఏమాత్రం బాధ కలిగించగూడదు అన్నది. ఎవరైనా మనకి బాధ కలిగిస్తే, వాళ్ళు చేసేది పాశవత. వాళ్ళ పట్ల మనం పాశవతకు పాల్పడగూడదు– మానవుడిగా ఉండాలంటే. మానవ ధర్మాన్ని బాగా పాటిస్తే, మోక్షం ప్రాప్తించటంలో ఆలస్యం జరగదు. మానవ ధర్మాన్ని అర్థం చేసుకుంటే అదే చాలు. వేరే ఏ ధర్మమూ అర్థం చేసుకునే అవసరం లేదు. మానవ ధర్మమంటే పాశవతకు తావివ్వగూడదు. అదే మానవ ధర్మం. మనం ఎవరినైనా తిట్టినట్లయితే అది పాశవత అవుతుంది. కానీ మనం పాశవతకు పాల్పడకపోతే, ఒక మనిషిలా సమతాభావంలో ఉంటూ, అతన్ని, "అన్నా నా తప్పేమిటి? నాకు చెప్తే నేను నా తప్పుని సరిదిద్దుకుంటా" అని

అడగాలి. మానవ ధర్మం ఎలా ఉండాలంటే మనం ఇతరులకు కొంచెం కూడా బాధపెట్టగూడదు. ఎవరి వలననైనా మనకి బాధ కలిగితే, అది అతని పాశవీ ధర్మం. అప్పుడు మనం దానికి ప్రతిగా పాశవిక ధర్మాన్ని అనుసరించగూడదు. పాశవి ముందు పాశవిగా ప్రవర్తించవద్దు. అదే మానవ ధర్మం. మీకు అర్థమౌతోందా? మానవ ధర్మంలో 'టిట్ ఫర్ టాట్' (దెబ్బకి దెబ్బ) నడవదు. ఎవరైనా మనల్ని తిట్టినపుడు మనం తిరిగి వాళ్ళని తిట్టినట్లయితే, ఎవరైనా కొట్టినపుడు వాళ్ళని మనం తిరిగి కొట్టినట్లయితే, మనం పశువే అయినట్లు కదా! మానవ ధర్మం ఎక్కడుంది అందులో? కనుక, ధర్మం ఎలా ఉండాలంటే, ఎవరికీ బాధ కలిగించగూడదు.

మానవుడు అని పిలుస్తాము కానీ మానవత్వం పోయింది. మరి అదెందుకింకా? నువ్వులలో నూనే లేనపుడు ఆ నువ్వులతో పనేముంది? దాన్ని నువ్వులు అని ఎలా అంటాం? వాళ్ళలో మానవత్వం పోయింది. మానవత్వమే ముందుగా కావలసింది. అప్పుడే సినిమావాళ్ళు పాడుతారు కదా, " .... మనిషి తానే మారెను..." అని. ఇక మిగిలిందేమిటి? మానవుడే మారిపోతే పెట్టిన పెట్టుబడంతా పోయినట్లే. ఇక దేనితో వ్యాపారం చేస్తావన్నా?

## అండర్ హ్యాండ్ తో కర్తవ్యం నెరవేరుస్తూ

**ప్రశ్నకర్త :** మన చేతి కింద ఎవరైనా పనిచేస్తుంటే, మన కింద మనిషే కాని లేక ఆఫీసులో ఎవరైనా కాని, లేదా మరెవరైనా కాని తన పనిని సరిగ్గా చేయకపోతే ఆ సమయంలో మనం అతనికి సరైన సలహానే ఇస్తాము. మరి దాని వలన అతనికి బాధ కలిగితే ఆ సమయంలో అతనిలో విరోధ భావం మొలకెత్తినట్లుగా అనిపిస్తే, అప్పుడు ఏం చెయ్యాలి?

**దాదాశ్రీ :** అదేం పరవాలేదు. మీ దృష్టి సరిగ్గా ఉన్నంతవరకు, ఏ నష్టమూ లేదు. కాని, అతని మీద మీ పాశవత (బాధ కలిగించే) ఉద్దేశ్యం

ఉండగూడదు. ఇక విరోధభావం ఉత్పన్నమైతే, మనం అతన్ని క్షమాపణ కోరుకోవాలి. అంటే, ఆ తప్పిదాన్ని స్వీకరించు. సంపూర్ణమైన మానవ ధర్మం ఉండాలి.

## నౌకరు వలన నష్టం కలిగినప్పుడు...

మనుషుల మధ్య అభిప్రాయభేదాలు ఎందుకు వస్తాయి?

**ప్రశ్నకర్త :** అభిప్రాయ భేధాలకు కారణం స్వార్థం.

**దాదాశ్రీ :** స్వార్థమని దేన్నంటారంటే జగడాలు లేనిదాన్ని స్వార్థంలో ఎప్పుడూ సుఖమే ఉంటుంది.

**ప్రశ్నకర్త :** కానీ, ఆధ్యాత్మిక స్వార్థమైతే అందులో సుఖముంటుంది. భౌతిక స్వార్థంలో దు:ఖమే ఉంటుంది కదా.

**దాదాశ్రీ :** ఔను కానీ, భౌతిక స్వార్థం కూడా సరైనదే అవుతుంది. తనలోని సుఖం ఏదైతే ఉందో, అది ఎప్పటికీ పోకూడదు, తగ్గిపోనూకూడదు. ఆ సుఖం పెరగాలి, అలాగే వృద్ధిచెందుతూవుండాలి. కానీ ఈ క్లేశం వలన భౌతిక సుఖం పోతుంది. పత్ని చేతి నుండి గ్లాసు పడిపోయి, దానివలన ఇరవై రూపాయల నష్టం కలిగితే, వెంటనే మనసు 'ఇరవై రూపాయల నష్టం కలిగించిందే' అని చింతిస్తుంది. ఓయీ మూర్ఖుడా, దాన్ని నష్టం అనరు. అది ఆమె చేతి నుండి కిందపడింది. నీ చేతి నుండి జారిపడితే నువ్వేమైనా దానికి తీర్పు ఇస్తాం, 'ఈమె వలన నష్టం కలిగింది' అని. అయితే ఆమె ఏమైనా బయటి వ్యక్తా? బయటి వ్యక్తయినప్పటికీ, నౌకరు అయినా సరే అలా చేయగూడదు. ఎందుకంటే అది ఏ నియమంతో కింద పడుతుంది? అది పడింది అంటే పడింది. దాని గురించిన ఆలోచనే వద్దు. నౌకరేమన్నా కావాలనే పడేస్తాడా?

కాబట్టి ఏ ధర్మాన్ని పాటించాలి? ఎవరైనా నష్టం కలిగిస్తే, అందుకు మన మనసులో ఏమైనా వ్యతిరేకత వస్తే, నిజానికి అతను మనకు వ్యతిరేకి కాదు. ఎవరైనా మనకి నష్టం కలిగిస్తారా, అలాంటిదేమీ లేదు. వాళ్ళు మన ఇంట్లో వాళ్ళయినా లేక నౌకరైనా సరే గ్లాసు కింద పడేస్తే అది నౌకరు పడేసినట్లు కాదు. దాన్ని పడేసేవారు వేరేవాళ్ళు. అందువలన నౌకరు మీద క్రోధాన్ని ఎక్కువగా చూపించవద్దు. అతనికి నెమ్మదిగా చెప్పండి, "అరె, నెమ్మదిగా నడవరాదు, నీ కాళ్ళు కాలలేదు కదా!" అని అడగండి. మన గ్లాసులు పది పదకొండు పగిలినట్లయితే లోలోపల కోపం వస్తుంది. అతిథుల ముందు ఏమీ అనరు కానీ, లోపల తిట్టుకుంటారు. అతిథులు వెళ్ళిపోగానే అతని సంగతి చూస్తారు. అలా చేయవలసిన పని లేదు. అది అన్నిటికన్నా పెద్ద అపరాధం. ఎవరు చేస్తున్నారన్నది తెలియదు. జగత్తులో కళ్ళకి ఏది కనిపిస్తే ఆ నిమిత్త మాత్రుడి మీదకే ఉరుకుతారు.

నేను ఇంత చిన్న పిల్లవానితో, వెళ్ళు ఈ గ్లాసుని బయట పడేసిరా అన్నాను. అతను భుజాలెగరేసి వెళ్ళనన్నాడు. ఏమీ నష్టం చేయలేదు. ఒక పిల్లవాడితో నేను, "దాదా బూట్లను బయటపడేసి రా" అంటే, అతను భుజాలెగరేసి, "వీటిని పడేయరు" అన్నాడు. ఎంత సరైన అవగాహన! అంటే, అలాంటివాటిని పడేయరు అని. నౌకరు కూడా పగలగొట్టడు. వీళ్ళంతా మూర్ఖులు. నౌకరుని చికాకు పెడతారు. అరె, నువ్వు నౌకరు అయినప్పుడు నీకు తెలుస్తుంది. అంటే, మనం అలా చేయకపోతే, మనకి ఎప్పుడైనా నౌకరు అయ్యే వంతు వస్తే, మనకి మంచి సేఠు దొరుకుతాడు.

తనను తాను ఇతరుల స్థానంలో పెట్టి చూసుకోవటమే మానవ ధర్మం! రెండవ ధర్మం ఇక ఆధ్యాత్మికం. అది దీనికంటే ఉత్తమమైనదే కాని, ఇంతైతే మానవ ధర్మం వచ్చివుండాలి.

## చరిత్రబలం ఎంత ఉంటే ప్రవర్తన అంత

**ప్రశ్నకర్త :** కానీ ఈ సంగతి తెలిసి కూడా మనం ఎన్నో సార్లు అలా ఉండక పోవటానికి కారణమేమిటి?

**దాదాశ్రీ :** ఎందుకంటే ఈ జ్ఞానం అసలు తెలుసుకోనేలేదు. నిజమైన జ్ఞానం తెలుసుకునేది కాదు. జ్ఞానం తెలుసుకున్నవారు కేవలం పుస్తకాల నుంచి తెలుసుకున్నారే కాని, ఏ క్వాలిఫైడ్ (యోగ్య) గురవు నుంచి తెలుసుకోలేదు. క్వాలిఫైడ్ గురువు అంటే, ఏమేం చెప్తారో అవన్నీ లోపల ఎగ్జాక్ట్ (యదార్థ రూపం) లో జరగాలి. నేను బీడీ తాగుతూ మీతో, "బీడీ వదిలెయ్యండి" అని అంటే, దాని ఫలితం ఏమీ ఉండదు. అందుకు చరిత్రబలం ఉండాలి. అందుకోసం గురువు పూర్తిగా చరిత్రబలం కలవాడైయ్యుండాలి. అప్పుడే మనం దాన్ని పాటిస్తాం. లేకపోతే ఒట్టిగా పాటించటం జరగదు.

మీరు చిన్నపిల్లవానితో, ఈ సీసాలో విషం ఉంది అని చెప్పండి. చూడు కనిపిస్తోంది కదా తెల్లగా! దీన్ని నువ్వు ముట్టుకోవద్దు అని అంటే ఆ బాలుడు ఏమంటాడు? విషం అంటే ఏమిటి అని. అప్పుడు మీరు, విషమంటే, దీనితో చచ్చిపోతారు అని చెప్తారు. అప్పుడు వాడు మళ్ళీ అడుగుతాడు, చచ్చిపోవటమంటే ఏమిటి అని. అప్పుడు మీరు, "అప్పుడు అక్కడ అతన్ని కట్టేసి తీసుకెళ్ళారు కదా, నువ్వేమో, 'తీసుకెళ్ళొద్దు... తీసుకెళ్ళొద్దు' అన్నావు కదా, కాని చనిపోయినవారిని తీసుకెళ్ళిపోతారు" అని చెప్తారు. దానితో వాడికి అర్థమైపోతుంది, తర్వాత దాన్ని ముట్టుకోడు. జ్ఞానమనేది అర్థం చేసుకున్నదైయ్యుండాలి.

ఒకసారి ఇది విషమని చెప్తే, ఆ జ్ఞానం ఎప్పుడూ తయారుగా ఉండాలి. అలా తయారుగా లేని జ్ఞానం అసలు జ్ఞానమే కాదు. అజ్ఞానం. ఇక్కడి నుండి

అహ్మదాబాదు వెళ్ళే జ్ఞానం, మీకు ఆ మ్యాప్ అదీ ఇచ్చిన తర్వాత దాన్ని అనుసరించి వెళ్తే అహ్మదాబాద్ రాకపోతే ఆ మ్యాప్ తప్పుదే కదా. ఎగ్జాక్ట్ రావాలి కదా.

## నాలుగు వైపులకు తిరుగాడటానికి కారణం

**ప్రశ్నకర్త :** మనిషి కర్తవ్యం గురించి మీరేమైనా చెప్పండి.

**దాదాశ్రీ :** మనిషి కర్తవ్యంలో, ఎవరైతే తిరిగి మనిషి జన్మే కావాలనుకుంటారో, వారి లిమిట్ (హద్దులను) తెలియజేస్తాను. పైస్థాయికి ఎదగకుండా, కింది స్థాయికి జారకుండా ఉండాలంటే, పైన దేవగతి, కింద జంతుగతి ఉన్నాయి, దానికంటే కింద నరకగతి ఉన్నది. ఈ మార్గాలున్నాయి. మీరు మనిషి గురించే అడుగుతున్నారా?

**ప్రశ్నకర్త :** దేహం ఉన్నంత వరకు మనిషిలా కర్తవ్యపాలన చెయ్యాలి కదా?

**దాదాశ్రీ :** మనిషి కర్తవ్య పాలన చేస్తారు కనుకనే మనిషి అయ్యారు. అందులోంచి మనం ఉత్తీర్ణులయ్యామంటే ఇక ఇప్పుడు ఎందులో ఉత్తీర్ణులవాలి? ప్రపంచం రెండు రకాలుగా ఉంది. ఒకటి మనిషి జన్మలోకి వచ్చిన తర్వాత క్రెడిట్ జమ అయినట్లయితే ఉచ్ఛ గతిలోకి వెళ్తారు. డెబిట్ జమ అయినట్లయితే కిందికి వెళ్తారు. ఒకవేళ డెబిట్, క్రెడిట్ రెండు వ్యాపారాలను నిలిపివేస్తే ముక్తి లభిస్తుంది. ఈ ఐదు స్థానాలు తెరిచేవున్నాయి. నాలుగు గతులున్నాయి. ఎక్కువ క్రెడిట్ ఉంటే దేవగతి లభిస్తుంది. క్రెడిట్ ఎక్కువ, డెబిట్ తక్కువగా ఉంటే మనుష్య గతి లభిస్తుంది. డెబిట్ ఎక్కువ, క్రెడిట్ తక్కువగా ఉంటే జంతుగతి లభిస్తుంది. సంపూర్ణంగా డెబిట్ ఉంటే నరకగతే. ఈ నాలుగు గతులు కాకుండా ఐదవది మోక్షగతి. ఈ నాలుగు గతులను మనుషులు పొందగలుగుతారు.

ఐదవ గతిని కేవలం భారతీయులో పొందగలుగుతారు. స్పెషల్ ఫర్ ఇండియా (భారతీయులకు ప్రత్యేకం). ఇతరులకు లేదు.

మనిషి జన్మే కావాలంటే ఆ మనిషి పెద్దవాళ్ళు, తల్లిదండ్రులకు సేవచేయాలి. గురుసేవ చేయాలి. లోకుల పట్ల ఒబ్లయిజింగ్ నేచర్ (పరోపకార స్వభావం) ఉండాలి. పది ఇస్తే పది తీసుకోవాలి. అలా వ్యవహారం శుద్ధత ఉంటే, ఎదుటివారితో ఇచ్చిపుచ్చుకునేవేమీ ఉండవు. వ్యవహారం ఆ విధంగా చెయ్యి, సంపూర్ణమైన శుద్ధ వ్యవహారం. మానవతలో ఉన్నట్లయితే ఎవరినైనా కొట్టే సమయంలో లేక కొట్టటానికి ముందు గుర్తుకొస్తుంది. మానవత్వం ఉంటే 'నన్ను కొడితే పరిస్థితి ఏమిటి?' అన్నది గుర్తుకొచ్చితీరవలసిందే. ఈ విషయం ముందే గుర్తుకు రావాలి. అప్పుడే మానవ ధర్మం మనగలుగుతుంది, లేకపోతే ఉండదు. అందులో వుంటూనే వ్యవహారాలన్నిటినీ చక్కబెట్టినట్లయితే, తిరిగి మనిషి జన్మే ప్రాప్తిస్తుంది. లేదంటే తిరిగి మనిషిగా పుట్టటం కష్టమే.

దీని పరిణామం ఎలా ఉంటుందన్న విషయం తెలియనివారు అసలు మనుషులనే అనిపించుకోరు. కళ్ళు తెరిచే నిద్రపోతే అది అజాగృతి, అతను మనిషనే అనిపించుకోడు. రోజంతా హక్కులేనిదాన్ని అనుభవించే ప్రయత్నమే చేస్తూ, కల్తీ చేస్తూవుండేవాళ్ళంతా జంతు జన్మే పొందుతారు. ఇక్కడి నుండి నేరుగా మనిషి నుంచి జంతు జన్మకి వెళ్ళి, అక్కడ అనుభవిస్తాడు.

తన సుఖాన్ని ఇతరులకు ఇచ్చినట్లయితే, తన హక్కులోని సుఖాన్ని కూడా ఇతరులకు ఇచ్చినట్లయితే, ఆ వ్యక్తి సూపర్ హ్యూమన్ అనబడతాడు. అందుకే దేవగతికి వెళ్తాడు. ఏ సుఖాన్నయితే తాను అనుభవించవలసివుందో, ఏదైతే తన కోసం తయారైందో, అది తనకు అవసరమైనప్పటికీ, ఇతరులకు ఇచ్చినట్లయితే, అతను సూపర్ హ్యూమన్. కనుక అతను దేవగతి సంప్రాప్తమౌతుంది. అనవసరం ఎవరైతే ఇతరులకు నష్టం కలిగిస్తాడో, దానివలన

తనకెటువంటి లాభం ఉండకోయినా ఎదుటివారికి భారీ నష్టాన్ని కలిగించినట్లయితే, ఆ వ్యక్తి నరకగతికి వెళ్తాడు. ఎవరైతే తనకి హక్కులేనిదాన్ని అనుభవిస్తారో, వాళ్ళు తమ ప్రయోజనం కోసం చేస్తారు కాబట్టి, జంతు గతికి వెళ్తారు. కానీ ఎవరైతే అకారణంగా ఇతరుల ఇల్లు తగలబెడతారో, అలాంటి దుష్కర్మలు చేస్తారో, దొమ్మీలు, దోపిడీలు చేస్తారో, అటువంటివారు నరకానికి వెళ్ళటానికే అర్హులు. ఎవరైతే ఇతర ప్రాణుల ప్రాణాలు తీస్తారో, లేదా చెరువులో విషం కలుపుతారో, లేదా నూతిలో ఏమైనా అలాంటివి పడేయటం చేస్తే, అలాంటివాళ్ళంతా నరకానికి యోగ్యులు. అన్నిటికీ బాధ్యత మీదే. ప్రపంచంలో వెంట్రుకవాసంత బాధ్యతయినా మనదే.

ప్రకృతి ఇంటిలో ఏ కాస్తయినా అన్యాయం ఉండదు. ఇక్కడి మనుషులలోనే బహుశా అన్యాయమనేది ఉంటుందేమో కాని, ప్రకృతి ఇంటిలో అంతా న్యాయప్రకారమే నడుస్తుంది. అన్యాయం ఎప్పుడూ జరగనేలేదు. అంతా న్యాయబద్ధంగా ఉంటుంది, జరిగేదంతా న్యాయమే అన్న సంగతి అర్థమైతే, దాన్ని 'జ్ఞానం' అంటారు. జరిగినదాన్ని 'అది తప్పయింది, ఇది తప్పయింది, ఇది సరిగ్గా జరిగింది' అని అంటూవుంటారే, దాన్ని 'అజ్ఞానం' అంటారు. జరిగేదంతా కరెక్ట్ (సరి అయినది).

## అండర్‌హ్యాండ్ పట్ల మానవ ధర్మం

ఎవరైనా మన మీద కోపం చూపించినట్లయితే, మనం దాన్ని సహించలేము. కానీ, రోజంతా మరొకరిని కోప్పడుతూనేవుంటాం. అరె. ఇదేం తెలివి? ఇది మానవ ధర్మం అనిపించుకోదు. తన మీద ఎవరైనా ఏమాత్రం కోపం చూపించినా సహించలేరు కాని, రోజంతా తాను మాత్రం ఇతరుల మీద కోపం చూపిస్తుంటారంటే, వాళ్ళు తన కింద అణిగివున్నారు కాబట్టా? కింద నలిగివున్నవారిని కొట్టటం పెద్ద అపరాధం ఔతుంది. కొట్టాలంటే నీ పైవాళ్ళని (బాస్, యజమానిని) కొట్టు. భగవంతుడు లేక మీపైవాళ్ళని, ఎందుకంటే

వాళ్ళు మీ పైన ఉన్నారు, శక్తివంతులు. ఈ అండర్‌హ్యాండ్ అశక్తులు కాబట్టి జీవితమంతా వాళ్ళని ఝాడిస్తుంటారు. నేనైతే అండర్‌హ్యాండ్ ఎంత తప్పు చేసినా అతన్ని కాపాడాను. కానీ పై స్థాయి ఎంత గొప్పదైనా, నాకైతే సరిపడదు, నేను ఎవరి పైనా ఉండను. పైస్థాయిలో ఉన్నది మంచివాడైతే పరవాలేదు కానీ, దాని అర్థం ఎల్లప్పుడూ అతను అలాగే ఉండాలని కాదు. అతనెప్పుడైనా మనలను ఏమైనా (మంచి, చెడు) అనవచ్చు. పైవాడు అని ఎవరిని అంటామంటే, అండర్‌హ్యాండ్‌ని చూసుకునేవాడిని. అతనే సత్యమైన పైవాడు. నువ్వు నన్నెప్పుడూ బెదిరిస్తుంటావా? మేము అందుకే పుట్టామా? ఆవిధంగా నువ్వేమిస్తావు మాకు?

మీ దగ్గర ఎవరైనా పనిచేస్తుంటే, అతన్ని ఎప్పుడూ తిరస్కార భావంతో చూడకండి. అతనితో చెలగాటం వద్దు. అందరితోనూ మర్యాదపూర్వకంగా ఉండండి. ఏం చెప్పగలం ఎవరితో ఏమవసరం పడుతుందో?

## ప్రతి ఒక్క కమ్యూనిటీలో మానవ ధర్మం

**ప్రశ్నకర్త :** మనుష్య గతిలో పధ్నాలుగు లక్షల యోనులు, లేయర్స్ (స్థాయిలు) ఉన్నాయి. వాటిని మానవ జాతిగా చూస్తే బయలాజికల్‌గా (శారీరకంగా) వారిలో భేదాలు కనిపించవు. అందరూ ఒకేలా ఉంటారు కానీ, వారిలో బయలాజికల్‌గా భిన్నంగా లేకపోయినా, వారి మానసం...

**దాదాశ్రీ :** అది డెవలప్‌మెంట్ (అంతర్వికాసం). వాటిలో భేదాలెన్నో ఉన్నాయి.

**ప్రశ్నకర్త :** స్థాయిలు వేరువేరైనప్పటికీ, బయలాజికల్‌గా అందరూ సమానమే అయినప్పుడు వాళ్ళలో కామన్ ధర్మమేదైనా ఉండొచ్చు కదా.

**దాదాశ్రీ :** కామన్ ధర్మమే మానవ ధర్మం. వారి వారి అవగాహననుబట్టి మానవ ధర్మాన్ని అనుసరించవచ్చు. ప్రతి మనిషి తన అవగాహనానుసారం

మానవ ధర్మాన్ని పాటిస్తాడు కానీ, అసలు అర్థంలో పాటించేవాడే అందరిలోకి ఉత్తముడు అనబడతాడు. మానవ ధర్మం సర్వ శ్రేష్ఠమైనది. కానీ మానవ ధర్మంలోకి రావాలి కదా. మానవ ధర్మంలోకి మనుషులు వచ్చిందెపుడు?

మానవ ధర్మం ఎంతో అందమైనది. కానీ, అది డెవలప్‌మెంట్‌నిబట్టి ఉంటుంది. అమెరికన్ల మానవ ధర్మం వేరు, మన మానవ ధర్మం వేరు.

**ప్రశ్నకర్త :** అందులోనూ తేడా ఉందా దాదాజీ? ఎలాంటి తేడా ఉంది?

**దాదాశ్రీ :** చాల తేడా ఉంది.

మన మమతకి వాళ్ళ మమతకీ మధ్య తేడా ఉంది. మనకు మన తల్లిదండ్రుల పట్ల ఎంత మమత ఉంటుందో అంత ఉండదు వారిలో. అలా మమత తగ్గటం వలన భావంలోనూ తేడా వస్తుంది, అంత తగ్గుతుంది.

**ప్రశ్నకర్త :** మమత ఎంత తగ్గితే భావంలో అంత తేడా వస్తుందా?

**దాదాశ్రీ :** దాన్నిబట్టే మానవ ధర్మం ఉంటుంది. కనుక, మనకున్నటువంటి మానవ ధర్మం ఉండదు. వాళ్ళూ మానవ ధర్మంలోనే ఉన్నారు. సుమారు ఎనభై శాతం మనుషులు మానవ ధర్మంలో ఉన్నారు. కానీ మనవాళ్ళే లేరు. మిగతా అందరూ వారి వారి లెక్క ప్రకారం మానవ ధర్మంలో ఉన్నారు.

## మానవత్వంలో రకాలు వేరు వేరు

**ప్రశ్నకర్త :** మానవ సమూహం ఏదైతే ఉందో, వారి అవగాహన, జైనులైనా, వైష్ణవులైనా, క్రిస్టియన్లయినా అన్ని చోట్లా ఒకేలా ఉంటారు కదా?

**దాదాశ్రీ :** డెవలప్‌మెంట్ ఎలా జరిగితే అవగాహన అలా ఉంటుంది. జ్ఞాని– అతనూ మనిషే కదా!

జ్ఞాని మానవత, అజ్ఞాని మానవత, పాపాత్ముని మానవత, పుణ్యాత్ముని మానవత, అందరి మానవత వేరు వేరుగా ఉంటాయి. మనిషి ఒకేలా ఉంటాడు అయినా సరే.

జ్ఞాని పురుష్ మానవత వేరుగా ఉంటుంది. అజ్ఞాని మానవత వేరేలా ఉంటుంది. మానవత అందరిలోనూ ఉంటుంది. అజ్ఞానిలో కూడా మానవత ఉంటుంది. అన్‌డెవలప్ (వికాసం లేని) మనిషి ఉంటే, అతనికీ మానవత ఉంటుంది కాని, అది వేరుగా ఉంటుంది. అది అన్‌డెవలప్, ఇది డెవలప్. పాపాత్ముని మానవత అంటే, మనకు ఎదురుగా దొంగ కనిపిస్తే అతనిలో మానవత ఎలాంటిది? అతను 'నిలబడు' అంటాడు. అది అతని మానవత. అతని మానవతను మనం చూసాం కదా. అతను మనల్ని 'తే, ఇవ్వు' అంటే మనం, 'సరే తీసుకోబాబూ, త్వరగా కానీ' అంటాము. నువ్వు నాకు ఎదురయ్యావంటే అది నీ పుణ్యమే కదా!

ఒక పిరికివాడు నాతో అన్నాడు, 'ఇప్పుడు టాక్సీలో తిరగలేము' అని. ఏం, ఏం జరిగింది? ఇన్ని టాక్సీలున్నాయి, వాటిలో తిరగలేము అంటే, అలా ఏం జరిగింది? ఏమైనా కొత్త చట్టం వచ్చిందా?' అని అడిగాను నేను.
అప్పుడతను ఇలా అన్నాడు, 'లేదు, టాక్సీవాళ్ళు దోచుకుంటారు. టాక్సీలో కొట్టి లాక్కుంటారు!' అరె, ఇలాంటి అజ్ఞానపు మాటలు మీరు ఎన్నాళ్ళు మాట్లాడుతారు? దోచుకోవటమనేది నియమానికి లోబడి జరుగుతుందా, నియమాన్ని తప్పి జరుగుతుందా? ప్రతిరోజు నలుగురు దోపిడీకి గురౌతారు. ఇప్పుడా బహుమానం మీకు లభిస్తుందన్న నమ్మకం మీకెలా ఏర్పడింది? ఆ బహుమానం చేరేది అలాంటి లెక్క ఉన్నవాళ్ళకి ఆ ఒక్క రోజు లభిస్తుంది. ప్రతిరోజు బహుమతులు అందుతాయా ఏమిటి?

క్రిస్టియన్లు కూడా పునర్జన్మలను నమ్మరు. మీరు వాళ్ళకి, పునర్జన్మని మీరెందుకు అర్థం చేసుకోరు? అని చెప్పినా కూడా వాళ్ళు దాన్ని నమ్మరు. కానీ

మనం, (వాళ్ళది తప్పు) అని చెప్పలేం. ఎందుకంటే అది మానవతకి విరుద్ధం. ఏమైనా అంటే ఎదుటివాళ్ళకి ఏమాత్రం బాధ కలిగినా, అది మానవ ధర్మానికి విరుద్ధం. మీరు వాళ్ళని ప్రోత్సహించాలి.

## మానవ ధర్మం ఇలా చెయిజారిపోయింది

మానవ ధర్మం ముఖ్యమైనది. మానవ ధర్మం అంతా ఒకేలా ఉండదు. ఎందుకంటే, మానవ ధర్మాన్ని పాటించాలని చెప్తారో దాన్ని పాటించాలి. ఒక యూరోపియన్ మీ పట్ల మానవ ధర్మాన్ని నిర్వర్తిస్తే, మీరు అతని పట్ల మానవ ధర్మాన్ని నిర్వర్తిస్తే, ఆ రెండిటికీ మధ్య చాల తేడా ఉంటుంది. ఎందుకంటే దాని వెనుక అతని భావన ఉంటుంది. మరి మీ భావన ఏమిటి? మీరు డెవలప్డ్ కనుక, ఆధ్యాత్మికం డెవలప్ అయిన దేశానికి చెందినవారు. అందువలన మన సంస్కారం ఎంతో మెరుగైన రకానిది. మానవ ధర్మంలోకి వచ్చినట్లయితే, మన సంస్కారం ఎంత ఉన్నతమైనదంటే, దానికి హద్దే లేదు. కాని, లోభం, దురాశల కారణంగా వీళ్ళలో మానవ ధర్మం చెయిజారిపోయింది. మన దగ్గర క్రోధం, అభిమానం, మాయ, లోభం 'ఫుల్లీ డెవలప్' అయ్యాయి (సంపూర్ణంగా వికాసం చెందాయి). అందువలన ఇక్కడి మనుషులు మానవ ధర్మాన్ని చెయిజార్చుకున్నారు. కానీ మోక్షానికి అర్హులే. ఎందుకంటే ఇక్కడ డెవలప్ అయిన దగ్గరి నుంచి వాళ్ళు మోక్షానికి అర్హులే అయ్యారు. వాళ్ళు మోక్షానికి అర్హులు కారు. వాళ్ళు ధర్మానికి అర్హులే కాని, మోక్షానికి అర్హులు కారు.

## మానవత్వం విషయంలో విశేష జ్ఞానం

**ప్రశ్నకర్త :** మానవతా లక్షణాలు విభిన్నంగా ఉన్నాయి. దీన్ని కాస్త విస్తారంగా వివరిస్తారా?

**దాదాశ్రీ :** మానవతా గ్రేడ్ (తరగతి) వేరు వేరుగా ఉంటాయి. ప్రతి దేశానికి ఉన్న డెవలప్‌మెంట్ ఆధారంగానే గ్రేడ్‌లన్నీ ఉంటాయి. మానవత

అంటే తన సొంత గ్రేడ్‌ని ఎలా నిర్ణయించుకోవలసివుంటుంది అంటే, 'నాకేదైతే అనుకూలంగా ఉంటుందో, అదే ఎదుటివారికి కూడా వచ్చేట్లు చేయాలి' అని. మనకి ఏది అనుకూలంగా ఉంటుందో, అదే విధమైన అనుకూలత ఎదుటివారికి కూడా వచ్చేటట్లుగా వ్యవహరించాలి. అది మానవత అనిపించుకుంటుంది. అందువలనే మానవత వేరువేరుగా ఉంటుంది. మానవత అందరికీ సమానంగా ఉండదు. వారి గ్రేడేషన్‌నిబట్టి ఉంటుంది.

తనకి ఏది అనుకూలంగా ఉంటుందో ఇతరులకు కూడా అదేవిధంగా ఉండేటట్లు చేయాలి. ఏదైనా నాకు బాధ కలిగించినట్లయితే, వాళ్ళకెందుకు కలిగించదు? మన వస్తువును ఎవరైనా దొంగిలిస్తే, మనకి బాధ కలుగుతుంది కాబట్టి, ఎవరిదైనా దొంగిలించే ముందు మనకీ ఆలోచన రావాలి, 'లేదు! ఇతరులకు బాధ కలిగించే పని ఎలా చేస్తాం?" అని. ఎవరైనా మనకి అబద్ధం చెప్తే, మనకి బాధ కలుగుతుంది. కాబట్టి ఇతరుల పట్ల అలా చేసే ముందు మనం ఆలోచించాలి. ప్రతి దేశానికీ, ప్రతి ఒక్క మనిషికీ గ్రేడేషన్ వేరు వేరుగా ఉంటుంది.

మానవత అంటే, 'తనకు ఏదైతే చెయ్యటం ఇష్టమో, ఇతరుల పట్ల కూడా అలాగే చేయటం.' ఈ చిన్న ఏర్పాటు మంచిదే కాని, ప్రతి దేశస్తులు కోరుకునేది వేరువేరుగా ఉంటుంది.

తనకి ఏదైతే అనుకూలం కాదో, అటువంటి ప్రతికూల వ్యవహారాలను ఇతరుల పట్ల చేయగూడదు. తనకి ఏది అనుకూలమో, ఇతరుల పట్ల కూడా అదే విధమైన ప్రవర్తన ఉండాలి. నేను మీ ఇంటికి వచ్చాననుకోండి మీరు, 'రండి కూర్చోండి' అంటారు. అది నాకు బాగుందనిపిస్తే, నా ఇంటికి కూడా ఎవరైనా వచ్చినపుడు నేను కూడా వాళ్ళని 'రండి, కూర్చోండి' అంటే అది మానవత అనిపించుకుంటుంది. మన ఇంటికి ఎవరైనా వచ్చినపుడు మనం

అలా అనకుండా, వాళ్ళ దగ్గరి నుంచి దాన్ని ఆశిస్తే, అది మానవత అనిపించుకోదు. మనం ఎవరి ఇంటికైనా అతిథులుగా వెళ్ళినపుడు వాళ్ళు మంచి భోజనం పెడితే, మనం అనుకోవలసింది ఏమిటంటే, మన ఇంటికి కూడా అతిథులు వచ్చినపుడు వాళ్ళకి మంచి భోజనం పెట్టాలి అని. ఎలా ఉండాలని అనుకుంటారో అలా చేయటమే మానవత.

తనని తాను ఎదుటివారి స్థానంలో ఊహించుకునే అన్ని పనులూ చేయాలి. అదే మానవత! మానవత ప్రతివారికీ వేరువేరుగా ఉంటుంది. హిందువులకు వేరు, ముసల్మానులకు వేరు, క్రిస్టియన్లకు వేరు, అందరికీ వేరు వేరుగా ఉంటుంది. జైనుల మానవత కూడా వేరుగా ఉంటుంది.

అలాగే ఎవరైనా అవమానిస్తే తనకి నచ్చక, ఎదుటివారికి అవమానం కలిగించటంలో శూరుడైతే, దాన్ని మానవత అని ఎలా అంటారు? కనుక, ప్రతి విషయంలోను ఆలోచించి వ్యవహరించాలి. అదే మానవత అనిపించుకుంటుంది.

సంక్షిప్తంగా చెప్పాలంటే, మానవతా రీతి ప్రతివారికీ వేరువేరుగా ఉంటుంది. 'నేనెవరికీ దు:ఖాన్ని కలిగించను' అన్నది మానవత బౌండ్రీ (సరిహద్దు). అయితే, ఆ బౌండ్రీ అందరికీ వేరువేరుగా ఉంటుంది. మానవ ధర్మానికి ఒకే కొలమానం లేదు. "దేనివలనైతే నాకు దు:ఖం కలుగుతుందో, అలాంటి దు:ఖాన్ని నేను మరెవరికీ ఇవ్వను. ఎవరైనా నాకు అలాంటి బాధని కలిగిస్తే నాకెలా ఉంటుంది? అందువలన నేను అలాంటి బాధని ఎవరికీ కలిగించను". ఆ వ్యక్తి తానుగా ఎంత డెవలప్ అయితే, అతను అంతమాత్రం చేస్తుంటాడు.

## సుఖం కలిగేది సుఖం ఇస్తేనే

**ప్రశ్నకర్త :** ఎవరి మనసునీ నొప్పించకుండా జీవించాలి అనుకునేవారు మానవాతా ధర్మాన్ని ఎరిగినవారు అని నేను తెలుసుకున్నాను.

**దాదాశ్రీ :** అదంతా మానవతా ధర్మమే. మానవ ధర్మానికి అర్థం ఏమిటి? ఎదుటివారికి మేలు చేస్తే మనకి మేలు కలుగుతుంది. మనం మంచిచేసే విధంగా వ్యవహరిస్తే, మనకీ మంచి జరుగుతుంది. బాధ కలిగేవిధంగా వ్యవహరిస్తే మనకి బాధ కలుగుతుంది. కనుక, మనకి మంచి జరగాలంటే, అందరికీ మంచి చేయాలి, బాధ కలగాలంటే బాధపెట్టాలి. ఆత్మ స్వాభావిక ధర్మమేమిటో తెలుసుకుంటే తప్పక మంచే జరుగుతుంది.

**ప్రశ్నకర్త :** అందరికీ మంచి చేయగల శక్తినివ్వమని ప్రార్థించాలి కదా!

**దాదాశ్రీ :** ఆ. అలాంటి ప్రార్థన చేయవచ్చు.

## జీవనం సాగించటంలో నిజమైన మానవ ధర్మం

**ప్రశ్నకర్త :** మనిషికి మౌలికావసరాలు అనే భోజనం, నీరు, విశ్రాంతి అనే సదుపాయాలు ప్రతి మనిషికీ కలగాలనే ప్రయత్నం చేయటం మానవ ధర్మమని అనవచ్చా?

**దాదాశ్రీ :** మానవ ధర్మమనే పదార్థమే వేరు. మానవ ధర్మం చేరుకునేది ఇంతవరకు– ఈ ప్రపంచంలో ధన ప్రాప్తి అనేది ప్రకృతి చేసిన పంపిణీ వ్యవస్థ. అందులో నా వంతు ఏదైతే ఉంటుందో అది మీరు ఇవ్వవలసిందే. అందువలన నేను లోభం చూపించవలసిన అవసరమే లేదు. లోభం లేకపోవటం మానవ ధర్మం అనిపించు కుంటుంది. కానీ అంత చేయలేకపోయినా, మనిషి కొంతవరకు దాన్ని పాటించినా చాలు. ఎక్కువే.

**ప్రశ్నకర్త :** అంటే దాని అర్థం, కషాయరహితమౌతూవుంటే, అది మానవ ధర్మమౌతుందా?

**దాదాశ్రీ :** కాదు. అలా అయినట్లయితే అది మళ్ళీ వీతరాగ ధర్మంలోకి వస్తుంది. భార్యతో జీవించటం, సంతానంతో జీవించటం, ఫలానావాళ్ళతో

జీవించటం, తన్మయాకారులైపోవటం, పెళ్ళి చేసుకోవటం, వీటన్నిటిలో కషాయరహితంగా జీవించట మనేది కుదరనే కుదరదు కానీ, మీకెలాంటి విషయాలలో బాధ కలుగుతుందో, అటువంటి బాధే ఇతరులకు కూడా కలుగుతుందన్న భావనలో ముందుకెళ్ళటమే మానవ ధర్మం.

**ప్రశ్నకర్త :** ఔను. కానీ, అందులో జరిగేది ఏమిటంటే, మనకి ఆకలి అవుతున్నదనుకోండి, ఆకలి ఒక రకమైన బాధ. దానికోసం మన దగ్గర సాధనం ఉంది, మనం తింటాం. కాని అటువంటి సాధనం లేనివాళ్ళకి దాన్ని అందించాలి. మనకి కలిగే బాధ ఇతరులకు కలుగకుండా ఉండేందుకు ఏమైనా చెయ్యటం కూడా మానవత అవుతుంది కదా?

**దాదాశ్రీ :** కాదు. మీరు అనుకున్నది ఏదైతే ఉందో అది మానవత కాదు. ప్రకృతిలోని నియమం ప్రకారం ప్రతి ఒక్కరికీ వారికి అవసరమైన ఆహారాన్ని అందజేస్తుంది. భారతదేశంలో ఏ గ్రామంలోనైనా భోజనం కాని లేక వస్త్రాలు కాని ఇవ్వటానికి ఎవరూ వెళ్ళరు. అటువంటిదేమీ లేదు. అది కేవలం పట్టణాలలోనే జరుగుతుంది. ఇది, ఇందులో వ్యాపార రీతిలో డబ్బు పోగుచేసుకునేందుకు చేసిన ఒక ప్రతిపాదన. సమస్య ఏమిటంటే, సామాన్య ప్రజానీకంలో, కొందరు అడగలేరు, తమ సమస్యను చెప్పుకోలేరు. మిగతా అన్నిచోట్ల ఇందులో కష్టమేమీ లేదు. దీన్ని అకారణంగా, అనవసరంగానే లేవనెత్తారు.

**ప్రశ్నకర్త :** ఎవరు అలాంటివారు?

**దాదాశ్రీ :** మనలో సామాన్య వర్గమంతా అంతే. అక్కడికి పోయి వాళ్ళని, మీకేమిటి సమస్య అని అడగండి. ఇక మిగతా మీరు చెప్పే ఈ మనుషులున్నారే దానమివ్వటం మంచిదని అనేవారు, వాళ్ళు తాగి తందనాలు ఆడుతుంటారు.

**ప్రశ్నకర్త :** అది సరే కానీ, సామాన్య ప్రజలకు ఇది అవసరమని మీరు అంటున్నారు కదా, వాళ్ళకివ్వటం ధర్మమే కదా.

**దాదాశ్రీ :** ఆ. కానీ, అందులో మానవ ధర్మం అనేది ఏముంది? మానవ ధర్మమంటే అర్థం, నాకు ఏ విధంగా బాధ కలుగుతుందో, ఇతరులకు కూడా అలాగే కలుగుతుంది కనుక, వాళ్ళకి అలాంటి బాధ కలుగని రీతిలో వ్యవహరించటం.

**ప్రశ్నకర్త :** అలాగే జరిగింది కదా ఎవరికైనా బట్టలు లేకపోతే...

**దాదాశ్రీ :** లేదు. అది దయాళు లక్షణం అవుతుంది. అందరు దయను ఎలా ప్రదర్శిస్తారు? ధనికులు మాత్రమే ఆ పని చేయగలరు.

**ప్రశ్నకర్త :** సామాన్య ప్రజలకు అవసరమైన వస్తువులు అందాలంటే, అవసరాలు తీరాలంటే, సామాజిక స్థాయిలో వాళ్ళకి అందించే ప్రయత్నం చేయటం సరైనదే కదా. సామాజిక స్థాయిలో అంటే, ప్రభుత్వం మీద, అలా చెయ్యమని, ఆ ప్రజలకు ఇవ్వమని, ఒత్తిడి తేవాలి. అలా చేయటం మానవ ధర్మం అవుతుందా?

**దాదాశ్రీ :** కాదు. అదంతా వాళ్ళ తప్పు ఇగోయిజమ్ (అహంకారం) అవుతుంది.

సమాజ సేవ చేసేవారు ప్రజలకు సేవచేస్తారు అని అంటారు. దయైనా చూపిస్తున్నామంటారు లేదా సానుభూతి చూపిస్తున్నామని అంటారు. కానీ మానవ ధర్మం అందరినీ స్పృశిస్తుంది. నా గడియారం పోయిందంటే నేను, ఎవరైనా మానవ ధర్మంలో ఉన్నవారైతే దాన్ని తిరిగిస్తారని నేను తలుస్తాను. అలాంటి సేవ అందరికీ చేసేవారుంటే వాళ్ళు చేసేది మంచి సేవ కాదు. ఒక మనిషితో నేను, "ఏం చేస్తున్నావు? ఎందుకోసం వాళ్ళందరికీ ఇచ్చేస్తున్నావు? అలా

ఇచ్చేస్తుంటారా? పెద్ద వచ్చాడు సేవచేసే వాడు! సేవకుడు! ఏం చూసుకుని సేవచేయటానికి బయటకు వచ్చావు? అని అన్నాను. ప్రజల సొమ్ము తప్పు మార్గంలో వెళ్తుంది. అయినా మనుషులు ఇచ్చేస్తుంటారు.

**ప్రశ్నకర్త :** కానీ, ఈ కాలంలో దాన్నే మానవ ధర్మమని అంటూవుంటారు.

**దాదాశ్రీ :** మనుషులను చంపేస్తున్నారు. మీరు వాళ్ళని బ్రతకనీయరు. అంటూ ఆ మనిషిని నేను బాగా కోప్పడ్డాను. ఏం మనిషివయ్యా నువ్వు? ఎవరు చెప్పారు నీకు ఇలా చెయ్యమని? ప్రజల దగ్గరి నుంచి డబ్బు వసూలుచేసి తేవటం, నీ దృష్టిలో పేదవాళ్ళు అనుకున్నవాళ్ళని పిలిచి ఇవ్వటం. అరె, దానికో ధర్మామీటరు (కొలమానం) ఉందా? అతనికి ఇవ్వాలి కాబట్టి అతను పేదవాడని అనిపించాడా నీకు? అలా అనిపించనివారికి ఇవ్వవు. తన కష్టాలను వర్ణించి చెప్పలేనివాడుంటే అతనికి ఇవ్వలేదు. మరో బాగా చెప్పగలిగేవాడికి ఇస్తున్నావు. పెద్ద వచ్చాడు ధర్మామీటరాయన అని అంటే, అతను నాతో అన్నాడు, మరి మీరు నాకు మరో మార్గాన్ని చూపించండి అని. ఈ మనిషి ధృఢంగా ఉన్నాడు కనుక, ఇతనికి నీ డబ్బులలో వెయ్యి, పదిహేను వందలు ఖర్చుపెట్టి ఒక తోపుడు బండి కొనివ్వు. అతను కూరగాయలు తీసుకునివచ్చి, దాని మీద అమ్మటం ప్రారంభిస్తాడు. అంతేకాదు, ఆ బండికి కిరాయి రెండు మూడు రోజులకు యాభై రూపాయలు చొప్పున కట్టిపోతుండమని చెప్పండి.

**ప్రశ్నకర్త :** ఉచితంగా ఇవ్వవద్దు. అతనికి ఆ విధమైన ఉత్పాదనా సాధనాన్నివ్వాలి.

**దాదాశ్రీ :** ఔను. లేకపోతే మీరు అతన్ని పనిలేనివాడిని చేస్తారు. ప్రపంచంలో ఎక్కడా పనిలేని వాళ్ళు లేరు. పనిలేని తనాన్ని మీరే ఈ విధంగా వ్యాపింపజేస్తున్నారు. దీన్ని మన ప్రభుత్వమే వ్యాపింపజేసింది. ఈ నాటకమంతా వోటు కోసమే.

మానవ ధర్మమైతే సేఫ్ సైడే (క్షేమం) చూపిస్తుంది.

**ప్రశ్నకర్త :** ఈ మాట నిజం. మనం దయ చూపిస్తున్నట్లయితే, అతనికి ఒకరి దయాధర్మాల మీద జీవిస్తున్న భావన కలుగుతుంది.

**దాదాశ్రీ :** తినటానికి దొరికింది కాబట్టి, వాళ్ళల్లో కొందరు సారా అలవాటుతో అక్కడికి పోయి కూర్చుని తిని, తాగి మజా చేసుకుంటారు.

**ప్రశ్నకర్త :** ఔను దాదా. తాగుతారు. దాన్నలా ఉపయోగించుకుంటారు.

**దాదాశ్రీ :** అదే జరుగుతున్నట్లయితే వాళ్ళని మనమింకా దిగజార్చగూడదు. మనం ఎవరినైనా బాగుచేయలేకపోతే కనీసం చెడగొట్టగూడదు. ఎలాగో తెలుసా? వాళ్ళు ఇతరుల బట్టలు తీసుకుని వీళ్ళకిస్తారు. కానీ అలా తీసుకునేవాళ్ళు ఆ బట్టలను అమ్ముకుని గిన్నెలు తీసుకుంటారు. దానిబదులు అలాంటివాళ్ళకు ఉపాధి కల్పించు. ఈవిధంగా బట్టలు, ఆహారాన్నివ్వటం మానవ ధర్మం కాదు. అరె అన్నా, అలా ఇవ్వగూడదు. దానిబదులు వాళ్ళని ఏదైనా పనిలో పెట్టు.

**ప్రశ్నకర్త :** మీరన్నది అందరికీ సమ్మతమే. ఎందుకంటే కేవలం దానం ఇచ్చి వాళ్ళని కదలలేనివాళ్ళుగా తయారుచేస్తున్నారు.

**దాదాశ్రీ :** దాని ప్రభావమే కదలలేకుండా ఉండటం. ఇంతటి అధిక దయాళువులు కదా. కానీ, అంత దయ చూపించాల్సిన పనిలేదు. అతనికో తోపుడు బండి ఇప్పించు, కూరగాయలు, ఆకుకూరలు ఇప్పించు. ఒకరోజు అమ్ముకునివస్తాడు, రెండవ రోజు అమ్ముకుని వస్తాడు, అతని నిత్య ఆదాయం ప్రారంభమౌతుంది. ఇలాంటి మార్గాలు మరెన్నో ఉన్నాయి.

## మానవ ధర్మానికి గుర్తు

**ప్రశ్నకర్త :** మేము మా స్నేహితులతో దాదాజీ గురించి మాట్లాడుతుంటాం. "మేము మానవ ధర్మాన్ని పాటిస్తాము అది సరిపోతుంది" అని, వాళ్ళు మాటను దాటిస్తారు.

**దాదాశ్రీ :** అంతే. మానవ ధర్మాన్ని పాటిస్తే వాళ్ళని మేము 'భగవాన్' అంటాము. తిండి తింటారు, స్నానం చేస్తారు, చాయ్ తాగుతారు, ఇది మానవ ధర్మం అనిపించుకోదు.

**ప్రశ్నకర్త :** కాదు, మానవ ధర్మమంటే అందరూ అనుకునేది ఏమిటంటే, ఒకరికొకరు సాయం చేసుకోవటం, ఎవరికైనా మంచి చేయటం, ఇతరుల పట్ల హెల్ప్‌ఫుల్‌గా ఉండటం అని.

**దాదాశ్రీ :** మానవ ధర్మమంటే అది కాదు. జంతువులు కూడా వాటి కుటుంబానికి సాయం చేసుకునే తెలివితేటలు కలిగివుంటాయి పాపం.

మానవ ధర్మమంటే, ప్రతి విషయంలోను అతని రావలసిన ఆలోచన ఏమిటంటే, నాకు కూడా ఇలా జరిగితే ఎలా ఉంటుంది అని. ఈ ఆలోచన ముందు రాకపోతే అది మానవ ధర్మంలోకి రాదు. ఎవరో ఒకరు నన్ను తిట్టారు, బదులుగా నేనూ వాళ్ళని తిట్టాను. దానికి ముందు నా మనసులో, "నాకు ఇంత బాధ కలుగుతోంది కదా, తిరిగి నేను అతన్ని తిట్టినట్లయితే అతనికి ఎంత బాధ కలుగుతుందో" అన్న ఆలోచన రావాలి. అలా అర్థం చేసుకొని అతను అంతటితో వదిలేస్తాడు.

ఇది మానవ ధర్మానికి మొదటి గుర్తు. మానవ ధర్మం ఇక్కడి నుండి మొదలౌతుంది. మానవ ధర్మానికి బిగినింగ్ ఇక్కడి నుంచే అవాలి. బిగినింగే లేకపోతే ఆ వ్యక్తి మానవ ధర్మాన్ని అర్థమే చేసుకోనట్టు.

**ప్రశ్నకర్త :** 'నాకు బాధ కలిగినట్లే ఇతరులకు కూడా బాధ కలుగుతుంది' అనే భావం ఉంది కదా, ఈ భావం డెవలప్ అవుతూవుంటే, మనిషికి మనిషి పట్ల అధికంగా ఏకత్వం డెవలప్ ఔతుంటుంది కదా.

**దాదాశ్రీ :** అద్వైతే జరుగుతుంది. అందరూ మానవ ధర్మంలో ఉత్కృష్టులౌతారు.

**ప్రశ్నకర్త :** ఔను. సహజరీతిలో ఉత్కృష్టత జరుగుతుంది.

**దాదాశ్రీ :** సహజరీతిలో జరుగుతుంది.

## పాపపు ఘటన, అది సత్యమైన మానవ ధర్మం

మానవ ధర్మంతో ఎన్నో ప్రశ్నలకు సమాధానం దొరుకుతుంది. అంతేకాక, మానవ ధర్మం లెవెల్ (సంతులనంతో) జరగాలి. దానికి మనుషులు ఆక్షేపణలు చేస్తే అది మానవ ధర్మమే కాదు. మోక్షం అవసరం ఎందరికో లేదు కానీ, మానవ ధర్మం అవసరం అందరికీ ఉంది. మానవ ధర్మంలోకి వస్తే ఎన్నో పాపాలు తగ్గిపోతాయి.

## దాన్ని అర్థం చేసుకుని చేయాలి

**ప్రశ్నకర్త :** మానవ ధర్మంలో, ఇతరుల పట్ల, వాళ్ళు కూడా అదే రకంగా వ్యవహరించాలని ఆశించటం వలన ఎన్నో సందర్భాలలో అది అత్యాచారమౌతుంది.

**దాదాశ్రీ :** లేదు. ప్రతివారూ మానవ ధర్మంలో ఉండాలి. దాన్ని ఇలాగే ఆచరించాలి అనే నియమేమీ లేదు. మానవ ధర్మమంటే ఏమిటన్నది ముందుగా అర్థం చేసుకుని మానవ ధర్మ పాలన చేయటం నేర్చుకోవాలి.

**ప్రశ్నకర్త :** ఔను. స్వయంగా అర్థంచేసుకొని. కానీ వీళ్ళు ఇతరులకు చెప్తారు ప్రవర్తన ఇలా ఉండాలి, అలా చెయ్యాలి, ఇలా చెయ్యాలి అని.

**దాదాశ్రీ :** అలా చెప్పే అధికారం ఎవరికి ఉంది? మీరేమైనా గవర్నరా? మీరలా చెప్పలేరు.

**ప్రశ్నకర్త :** ఔను. అందుకే వాళ్ళు అత్యాచారులౌతారు.

**దాదాశ్రీ :** అత్యాచారనే అంటారు! స్పష్టంగా అత్యాచారులే. మీరు ఎవరికీ ఒత్తిడి కలిగించలేరు. మీరు అతనికి అర్థమయేటట్లు చెప్పగలుగుతారు, ఇలా

చేస్తే నీకు లాభదాయకమౌతుంది, మీరు సుఖంగా జీవిస్తారు అని. ఒత్తిడయితే కలిగించనేలేరు ఎవరికీ.

## మానవ జీవితాన్ని ఇలా ప్రకాశమానం చెయ్యాలి...

మనిషిలా బ్రతకటమంటే ఇదేనా? రోజంతా తినటం తాగటం అటు ఇటు తిరగటం, ఒకరిద్దరిని తిట్టిరావటం, రాత్రికి నిద్రపోవటం. దీన్ని మనిషి జీవితం అని ఎలా అంటారు? ఈ విధంగా మానవ జీవితమంటే సిగ్గుపడేటట్టు చేస్తున్నారు. మనిషిలా బ్రతకటమంటే పగలు ఐదు నుంచి ఇరవై ఐదు మందికి చల్లగా చూసి ఇంటికి రావటం. కానీ వీళ్ళు, మానవ జీవితమంటే సిగ్గుపడేటట్టు చేస్తున్నారు.

## స్కూలు, కాలేజ్‌లకి పుస్తకాలను పంపించు

వీళ్ళు తమను తాము ఏమనుకుంటున్నారు? “మేము మానవులం, మానవ ధర్మపాలన చేస్తాం” అంటారు. నేను అడిగాను, “ఆ. తప్పక పాటించండి. అర్థం చేసుకోకుండానే చాలా కాలం చేసారు. ఇక ఇప్పుడు సరిగ్గా తెలుసుకుని మానవ ధర్మపాలన చేయండి” అని. మానవ ధర్మమనేది అతి శ్రేష్ఠమైన వస్తువు.

**ప్రశ్నకర్త :** కానీ దాదాజీ, మనుషులు మానవ ధర్మానికి నిర్వచనమే వేరేవిధంగా ఇస్తున్నారు.

**దాదాశ్రీ :** ఔను. దాని మీద మంచి పుస్తకమే లేదు. కొందరు మహాత్ములు రచిస్తారు కానీ దాని అర్థం అందరికీ పూర్తిగా అర్థం కాదు. అందువలన పూర్తి విషయాన్ని పుస్తక రూపంలో చదవాలి, అర్థం చేసుకోవాలి, అప్పుడతనికి అనిపిస్తుంది ఇంతవరకు అనుకుంటున్నది అంతా తప్పు అని. అటువంటి మానవ ధర్మం పుస్తకాన్ని తయారుచేసి, స్కూల్‌లో ఒక వయసులోని పిల్లలకు బోధించాలి. జాగృతిలో ఉండటమనేది వేరు, దాని సైకలాజికల్ ఎఫెక్ట్ (మానసిక ప్రభావం)

వేరు. స్కూల్‌లో అలా నేర్చుకుంటే వాళ్ళకి గుర్తుంటుంది. ఎవరి వస్తువైనా కిందపడితే వాళ్ళకి వెంటనే గుర్తుకొస్తుంది, 'అరె, నా వస్తువే ఎక్కడో పోతే నాకెలా ఉంటుంది? దీనివలన ఇతరులకు ఎంత బాధ కలుగుతుందో కదా' అని. అంతే, ఇదే సైకలాజికల్ ఎఫెక్ట్. ఇందులో జాగృతి అవసరమేమీ లేదు. అందువలన అటువంటి పుస్తకాన్ని ముద్రించి, ఆ పుస్తకాన్నే అన్ని స్కూళ్ళు, కాలేజ్‌లలో ఒక వయసులోని విద్యార్థులకు అందుబాటులోకి తేవాలి.

మానవ ధర్మపాలన చేస్తే వేరే పుణ్యకార్యాలు చేయవలసిన పనే లేదు. అది పుణ్యకార్యం. మానవ ధర్మం మీద పుస్తకం రాయాలి. అందులో మానవ ధర్మం అంటే ఏమిటో తెలియజేయాలి. అది ఎలాంటి పుస్తకంగా రాయాలంటే, భవిష్యత్తులో కూడా అది మనుషులు చదివేటట్లుగా ఉండాలి.

**ప్రశ్నకర్త :** ఇతను వార్తాపత్రికలో వార్తలు రాస్తుంటాడు కదా!

**దాదాశ్రీ :** లేదు. అది సరిపోదు. రాసిన వార్త రద్దీలోకి పోతుంది. అందువలన పుస్తకాలే రాయాలి. ఆ పుస్తకం ఎవరిదగ్గరైనా ఉంటే మళ్ళీ దాన్ని ముద్రించేవారు వస్తారు. అందువలన నేను అనేదేమిటంటే, ఇవన్నీ ఈ వెయ్యి పుస్తకాలు, ఆత్మవాణి పుస్తకాలన్నిటినీ పంచిపెడుతుండండి. ఒకటీ అరా మిగిలితే భవిష్యత్తులో కూడా మనుషులకు ఉపయోగ పడతాయి. లేకపోతే ఈ మిగిలినవన్నీ రద్దీలోకి పోతాయి. వార్తాపత్రికలలో రాసేవి బంగారం విలువచేసేవైనా, రెండవ రోజు రద్దీలో అమ్మేస్తారు మన భారతీయులు. లోపల మంచి పేజీ ఏదైనా ఉన్నా దాన్ని చింపిపెట్టుకోరు. ఎందుకంటే రద్దీలో అంత బరువు తగ్గిపోతుంది కదా. అందువలన ఒకవేళ ఈ మానవ ధర్మం మీద పుస్తకమేదైనా రాస్తే....

**ప్రశ్నకర్త :** దాదాజీ వాణిలో మానవ ధర్మం మీద చాల ఉండివుండవచ్చు.

**దాదాశ్రీ :** చాలా చాలా వచ్చాయి. వాటిని ప్రచురించమని నీరు బెహన్‌కి చెప్తాను. నీరూ బెహన్‌కి చెప్పండి. వాణీని బయటకు తీసి పుస్తక రూపంలో తీసుకునిరమ్మని.

మానవత అనేది మోక్షం కాదు. మానవతలోకి వచ్చిన తర్వాత మోక్ష ప్రాప్తికి సంసిద్ధత జరుగుతుంది. లేకపోతే మోక్షప్రాప్తి అంత సులభంగా జరిగేది కాదు.

**జై సచ్చిదానంద**

## శుద్ధాత్మకి ప్రార్థన

హే అంతర్యామీ పరమాత్మా! నీవు నాలో ఉన్నవిధంగానే జీవులందరిలో విరాజమానమై వున్నావు. నీ యొక్క దివ్య స్వరూపమే నా నిజ స్వరూపము. నా నిజ స్వరూపము పవిత్ర ఆత్మ.

హే శుద్ధాత్మ భగవాన్! నేను నీకు అభేదభావముతో అత్యంతభక్తి పూర్వకంగా నమస్కరించుచున్నాను.

అజ్ఞానవశాత్తు నేను చేసిన తప్పులనన్నింటిని ❖ నీ ముందు ఒప్పుకొనుచున్నాను. నేను ఈ తప్పులకు పశ్చాత్తాపం చెందుతూ నీ క్షమకై అర్థిస్తున్నాను. ప్రభూ! దయతో నన్ను క్షమించు, నన్ను క్షమించు, నన్ను క్షమించు. ఆ తప్పులను మరల చేయకుండునట్లు నాకు శక్తిని ప్రసాదించు.

హే శుద్ధాత్మ భగవాన్! మాకు నీతోగల భేద భావము తొలగిపోయి మేమందరము నీతో అభేదతను పొందునట్లు ఆశీర్వదించు. మేము సదా నీతో అభేదతతో తన్మయాకారతను చెందెదము గాక!

(❖ గతంలో నీవు చేసిన తప్పులను గుర్తు తెచ్చుకోవాలి)

## ప్రతిక్రమణ : దివ్యమైన క్షమాపణా విధానము

నేను దాదా భగవాన్ సాక్షిగా ❖...................... యొక్క మనోవచన కాయము కంటె పూర్తిగా వేరైన పవిత్రాత్మకు నమస్కరించుచున్నాను.

నేను నా తప్పులను జ్ఞప్తికి తెచ్చుకొన్నాను (ఆలోచన) ❖❖

ఆ తప్పులకై నేను క్షమాపణ కోరుచున్నాను (ప్రతిక్రమణ)

ఆ తప్పులను మరల చేయనని దృఢముగా నిశ్చయించుకొనుచున్నాను (ప్రత్యాఖ్యాన్)

ప్రియాతి ప్రియమైన దాదాభగవాన్! ఈ దృఢ నిశ్చయమును పాలించు శక్తిని నాకు అనుగ్రహించు.

❖ మీ వలన గాయపడిన వ్యక్తి పేరు

❖❖ ఆ వ్యక్తిపట్ల మీరు ఒనర్చిన దోషాలను గుర్తుచేసుకోవాలి.

# తెలుగులో దాదా భగవాన్ పుస్తకాలు

| | |
|---|---|
| 1. | అన్ని చోట్లా సర్దుబాటు |
| 2. | విభేదాలను తొలగించడానికి |
| 3. | ఎలాగైనా జస్టిస్ జరిగింది |
| 4. | బాధితుడు తప్పిదము |
| 5. | క్రోధం |
| 6. | చింత |
| 7. | నేను ఎవరు? |
| 8. | భావనతో మెరుగుపడతాయి జన్మ-జన్మలు |
| 9. | మృత్యు సమయం దానికి ముందు, దాని తర్వాత... |
| 10. | ఆత్మ సాక్షాత్కారం |
| 11. | మానవ ధర్మం |
| 12. | సేవ, పరోపకారం |
| 13. | ప్రతిక్రమణ |
| 14. | భార్యాభర్తల దివ్య వ్యవహారం |
| 15. | అంతఃకరణ స్వరూపం |


❖ తెలుగులో మరిన్ని పుస్తకాలు జోడించబడుతున్నాయి మరియు త్వరలో అందుబాటులోకి వస్తాయి.

❖ Dada Bhagwan books are available in different languages: Gujarati, Hindi, English, Marathi, Telugu, Kannada, Oriya, Malayalam, Bengali, Punjabi, Assamese, Tamil, German, Spanish, Russian, etc.

❖ 'Dadavani' Magazine is published every month in three languages: Gujarati, Hindi & English.

❖ All Dada Bhagwan books and magazines are also available on online book store : https://store.dadabhagwan.org

# దాదా భగవాన్ ఫౌండేషన్ తెలుగు యూట్యూబ్ ఛానల్




❖ ఇది అడాలజ్ దాదా భగవాన్ ఫౌండేషన్ యొక్క అధికారిక తెలుగు యూట్యూబ్ ఛానెల్.

❖ దిగువ లింక్ నుండి తెలుగు భాషలో సత్సంగ వీడియోలను చూడండి.

**‘Dada Bhagwan Foundation Telugu’ Channel:**

https://dbf.adalaj.org/yttelugu

*Open Link OR*

*Scan QR*

YouTube

---

*Dada Bhagwan Foundation Youtube video channels are available in other regional languages: Gujarati, Hindi, Marathi, Bengali, Tamil, Telugu, Kannada, Malayalam, Spanish, Portuguese, etc.*

# Persons to Contact

## Dada Bhagwan Foundation

**Adalaj** : **Trimandir**, Simandhar City, Ahmedabad-Kalol Highway
P/O: Adalaj, Dist. Gandhinagar - 382421, Gujarat, India.
Tel: +91-9328661166 / 9328661177
E-mail : info@dadabhagwan.org

**Mumbai** : **Trimandir**, Rushivan, Kajupada, Borivali (E)
Tel: +91-9323528901

| | | | |
|---|---|---|---|
| **Kolkata:** | 9830093230 | **Delhi:** | 9810098564 |
| **Jaipur:** | 9351408285 | **Chennai:** | 7200740000 |
| **Bhopal:** | 9425024405 | **Patna:** | 7352723132 |
| **Indore:** | 9039936173 | **Amravati:** | 9422915064 |
| **Raipur:** | 9329644433 | **Bangalore:** | 9590979099 |
| **Chandigarh:** | 9780732237 | **Hyderabad:** | 9989877786 |
| **Kanpur:** | 9452525981 | **Pune:** | 9422660497 |
| **Bhubaneswar:** | 8763073111 | **Jalandhar**: | 9814063043 |
| **Varanasi:** | 9795228541 | **Sangli:** | 9423870798 |

| | |
|---|---|
| **USA: Dada Bhagwan Vignan Institute**<br>Tel: + 1-877-505-DADA (3232)<br>Email: info@us.dadabhagwan.org | **U.K: Dada Darshan (UK)**<br>Tel: +44 330-111-DADA (3232)<br>Email: info@uk.dadabhagwan.org |
| **Germany** : +49 700 32327474<br>**UAE** : +97 1557316937<br>**Kenya** : +25 4722722063<br>**Dubai** : +971 501364530 | **Australia** : +61 421127947<br>**Singapore** : +65 81129229<br>**New Zealand** : +64 210376434 |

Website : www.dadabhagwan.org

# మానవత్వాన్ని స్వీకరించండి



జీవితంలో మానవ ధర్మాన్ని అనుసరించండి. మానవ ధర్మమంటే అర్థం, ప్రతి విషయంలోను, “నాకూ అలాగే జరిగితే ఏమిటి పరిస్థితి?” అన్న ఆలోచన రావాలి. ఎవరైనా నన్ను తిట్టినట్లయితే, నేనూ తిరిగి వాళ్ళని తిట్టటానికి ముందు, “నాకే ఇంత బాధ కలుగుతుంటే, నేను తిట్టినందువలన ఆ మనిషికి ఎంత బాధ కలుగుతుందో!” అని ఆలోచించి రాజీపడి పరిష్కరించాలి. ఇది మానవ ధర్మానికి మొదటి సంకేతం. ఇక్కడి నుండే మానవ ధర్మం ప్రారంభమౌతుంది.

అందువలన ఈ పుస్తకాన్ని ముద్రించి, అన్ని స్కూళ్ళు, కాలేజీలలో మొదలుపెట్టాలి. అన్ని విషయాలను పుస్తక రూపంలో చదివి, అర్థం చేసుకోండి- మనం ఇప్పటి వరకూ నమ్ముతున్నదంతా తప్పు అని. ఇప్పుడు సత్యాన్నెరిగి మానవ ధర్మ పాలన చెయ్యాలి. మానవ ధర్మమే సర్వ శ్రేష్ఠమైనది.

-దాదాశ్రీ

मूल दीपक से प्रकटे दीपमाला
dadabhagwan.org

9 789391 375614
Printed in India
Price ₹35